ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
1.6.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 4 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Siddipet Circulated to : Telangana






ఉగ్రవాదానికి దీటుగా

## జవాబు ఇచ్చాం

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో మోడీ

ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. ఉగ్రవాదంపై పోరాటం ఇంకా ఆగలేదని ప్రధాని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ భారతదేశ చరిత్రలో అతిపెద్ద విజయవంతమైన ఆపరేషన్ అన్నారు. బుల్లెట్‌కు షెల్‌తో సమాధానం ఇస్తామన్నారు.

02

# ఆధునిక వసతులతో గోశాలలు

### గోశాలల ఏర్పాటుకు కమిటీ



- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, మే 31:** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సీఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సీఎం అన్నారు.

మిగతా 2 లో



### అనారోగ్యంతోనే 8 కోడెలు మృతి


- వేములవాడ గోశాలను సందర్శించిన కలెక్టర్
- కలెక్టర్‌కు అధికారుల వివరణ
- రక్షణచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం




## మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

- థాయిలాండ్ బ్యూటీకి దక్కిన వరించిన అదృశ్యం
- టాప్-4లో మార్టినిక్, ఇథియోపియా, పోలెండ్, థాయిలాండ్ అందగత్తెలు
- నెలరోజులపాటు ఉత్కంఠగా సాగిన మిస్ వరల్డ్ పోటీలు

02




# కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు



03

## కేసీఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు

- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి
- నూతన కార్యాలయం ప్రారంభించిన కవిత



ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి

## కట్టుబడి ఉన్నాం

- ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**భద్రాచలం, మే 31:** ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేం దుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యక ర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.

మిగతా 2 లో




## 10న భారత్ బంద్

మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల

.. వివరాలు 4లో

# కోరలు చాస్తోన్న కోవిడ్



02

- దేశవ్యాప్తంగా 2,700 కోవిడ్ కేసులు
- ఏడు మరణాలు నమోదు
- రాజధాని ఢిల్లీలో ముగ్గురు మృతి

మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది.

# గిరిజనాభివృద్ధికి పెద్దపీట



- కాంగ్రెస్‌తోనే గిరిజనలకు మేలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం, మే 31 :** గిరిజన వర్గాల అభివృద్ధికి బాటలు వేస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాం గ్రెస్‌తోనే గిరిజను ల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండల పరిధిలోని కిన్నెర సాని క్రీడా ఆశ్రమ పాఠశాల లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ పాలనలో గిరిజనుల అభివృద్ధికి సుమారు 25 లక్షల అసైన్డ్ భూముల ను పంపిణీ చేశారని తెలిపారు.

మిగతా 2 లో



# గిరిజనాభివృద్ధికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

ఆ భూములను ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు స్వాధీనం చేసుకొన్నారని ఆరోపించారు. భూ భారతి చట్టం ద్వారా ఆ భూములను సర్వే చేసి మళ్లీ గిరిజనులకు స్వాధీనం చేస్తామని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కాంగ్రెస్ కొత్త విధానాలతో పథకాలను ప్రవేశ పెడుతున్నదని పేర్కొన్నారు. ప్రజల, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఇచ్చిన హామీ మేరకు ధరణి స్థానంలో భూ భారతిని అమలు చేస్తున్నదని అన్నారు. గిరిజన ప్రజల హక్కులపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గిరిజన బిడ్డ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా ఏఐసిసి సభ్యురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి పాఠశాల ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపిలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, పినపాక, అశ్వారావుపేట, డోర్నకల్ ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, డాక్టర్ జాటోత్ రాంచందర్‌నాయక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 4న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

**హైదరాబాద్, మే 31 :** సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన జూన్ 4వ తేదీన ఉండనుంది. జూన్ 4వ తేదీన రావాలని సీఎం రేవంత్‌రెడ్డి, పిసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లకు ఏఐసిసి అగ్రనేతలు సూచించినట్లుగా సమాచారం. అదేరోజు పిసిసి కార్యవర్గ కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లో మకాం వేసి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. దీంతోపాటు పార్టీ పదవులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ అవకాశం ఇస్తే బాగుంటుందో మీనాక్షి నటరాజన్ నియోజకవర్గాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే మీనాక్షి ఇచ్చే నివేదిక ఆధారంగా పిసిసి కార్యవర్గంతో పాటు- మంత్రివర్గ విస్తరణలో కూడా పలువురికి అవకాశాలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే జూన్ 4వ తేదీన ఈ రెండు అంశాలు కొలిక్కి వస్తాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

మొదటి పేజీ తరువాయి

దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టు-కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు- కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

# కోరలు చాస్తోన్న కోవిడ్

**న్యూఢిల్లీ, మే 31 :** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు. 24 గంటల్లో మహారాష్ట్రలో రెండు మరణాలు సంభవించగా.. గుజరాత్, కర్ణాటక, పంజాబ్ మరియు తమిళనాడులో ఒక్కొక్కటి చొప్పున మరణాలు సంభవించాయి. ఇక ఢిల్లీలో తాజాగా కోవిడ్‌తో ఇద్దరు చనిపోయారు. జనవరి నుంచి ఇప్పటి వరకు కరోనాతో చనిపోయిన సంఖ్య ఢిల్లీలో 3కు చేరింది.

# గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటన

## అగ్నిమాపకశాఖ సత్వరం స్పందించింది



**హైదరాబాద్,మే31:** గుల్జార్ హౌస్ బాధితుల ఆరోపణలపై అగ్నిమాపక శాఖ స్పందించింది. ఈ సందర్భంగా ఫైర్ డీఎఫ్ఓ వెంకన్న మాట్లాడుతూ.. మాకు ఫోన్ కాల్ వచ్చిన ఒకటిన్నర నిమిషంలో సంఘటన స్థలానికి చేరుకున్నాం.. ఫైర్ ఇంజన్లో పూర్తిస్థాయి అధునాతన పరికరాలు ఉన్నాయి.. ఫైర్ ఇంజన్లో 4,500 లీటర్ల నీరు ఎప్పుటికి నిల్వ ఉంటు-ంది.. ముందు మంటలు ఆర్పేసిన తర్వాత లోపలికి వెళ్లి బాధితులని రెస్క్యూ చేశాం.. దట్టమైన పొగలు మంటలు వస్తుండటంతో వాటిని ఆర్పే ప్రయత్నం ముందుగా చేశాం.. భవనం పైనుంచి మరికొన్ని టీ-ంలు లోపలికి వెళ్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. భవనం లోపలికి వెళ్ళేందుకు ఎక్కడ నుంచి అవకాశం లేకుండా పోయింది.. వెనుక నుంచి ముందు భాగం నుంచి గోడలను పగల కొట్టి ప్రజలు లోపలికి వెళ్లడం జరిగింది డీఎఫ్ఓ వెంకన్న అన్నారు. అయి-ంతే, బాధితులను కాపాడే ప్రయత్నం చేస్తూనే మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేశామని అగ్నిమాపక శాఖ డీఎఫ్ఓ వెంకన్న చెప్పుకొచ్చారు. మా ప్రాణాలను ప్రాణంగా పెట్టి గుల్జార్ హౌస్ లో రిస్క్యూ ఆపరేషన్ చేశాం.. గుల్జార్ హౌస్ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం మాకు బాదేసింది.. బాధితులను కాపాడేందుకే మేము నిత్యం ప్రయత్నం చేస్తాం.. మా శాఖ నుంచి ఎలాంటి నిర్లక్ష్య ధోరణి అవలంబించ లేదు అని వెల్లడించారు.

# మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత



**హైదరాబాద్, మే 31:** మిస్ వరల్డ్-2025 విజేతగా థాయిలాండ్ బ్యూటీ ఒపల్ సుచత ఎంపికయ్యింది. ఈమెకు రూ. 8.5 కోట్ల ప్రైజ్ మనీ అందనున్నది. టాప్-4లో మార్టినిక్, ఇథియోపియా, పోలెండ్, థాయిలాండ్ దేశాల అందగత్తెలు నిలవగా.. ఓపల్ అత్యుత్తమ సమాధానం చెప్పి మిస్ వరల్డ్ కిరీటాన్ని అందుకున్నది. నెలరోజులపాటు ఉత్కంఠగా సాగిన 72వ మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్‌గా ముగిసాయి. థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాత ప్రపంచ సుందరి కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మిస్ ఇండియా నందిని గుప్తా టాప్-8లో కూడా స్థానం దక్కించుకోలేకపోయారు. మిస్‌వరల్డ్ విజేతకు 8 కోట్ల 50 లక్షల రూపాయల ప్రైజ్‌మనీ దక్కనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, సినీ ప్రముఖులు మిస్‌వరల్డ్ ఫైనల్స్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండేజ్ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఇక బ్యూటీ విత్ పర్పస్ విజేతగా మిస్ ఇండోనేషియా మోనికా కెజియా.. మిస్ వరల్డ్ బ్యూటీ విత్ పర్పస్ బ్రాండ్ అంబాసిడర్‌గా సుధారెడ్డి ఎంపికయ్యారు. అటు సినీనటుడు రానా చేతుల మీదుగా సోనూసూద్ కి మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు అందుకున్నారు.

# ఆధునిక వసతులతో గోశాలలు

మొదటి పేజీ తరువాయి



పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అనారోగ్యంతోనే 8 కోడెలు మృత్యువాత

- వేములవాడ గోశాలను సందర్శించిన కలెక్టర్
- కలెక్టర్‌కు అధికారుల వివరణ
- రక్షణచర్యలు తీసుకోవాలని ఆదేశం

**హైదరాబాద్, మే 31:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అయితే కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయి-న ఉన్నట్లు- తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పాల్గొన్న మోడీ




**భోపాల్, మే 31 :** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు. భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ-కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

- వారితో ప్రజలకు ఏం ఉపయోగం
- కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
- సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సీఎం రేవంత్
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్,మే 31 :** భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్‌పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఆర్ఎస్, బిజెపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజెపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఆర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఆర్ఎస్ అడ్డుకున్నా బిజెపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రొడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరీష్ రావులు చార్ పత్తా అయితే కెసిఆర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.



## కాళేశ్వరంపై అబద్ధాలు కట్టిపెట్టండి

### రంగనాయక సాగర్‌కు నీళ్లు ఎక్కడివి

### మంత్రి ఉత్తమ్ తదితరులపై హరీష్ రావు మండిపాటు

**సిద్దిపేట, మే 31:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాలేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూర్ఖులు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు- ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటు-న్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## బీజేపీలో ఎప్పటికీ బీఆర్ఎస్ కలవదు

### విలీనం వార్తలు అన్నీ అసత్య ప్రచారాలే

### మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి

**హైదరాబాద్, మే 31 :** బీజేపీలో బీఆర్ఎస్ కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజ నాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడు తున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటు-ంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

## కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

### కేసీఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు

### నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

### బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ

### ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం

### తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి

### నూతన కార్యాలయం ప్రారంభించిన కవిత



**హైదరాబాద్, మే 31:** కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కేసీఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం? తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

### బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 31:** ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## దిగ్గజ కార్పొరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

- తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కేటీఆర్

**హైదరాబాద్, మే 31:** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ:ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీలో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు



ఆలోచనా థృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

## కవిత తాటాకు చప్పళ్లకు బీజేపీ భయపడదు

### ఎంపీ రఘునందన్‌రావు



**సిద్దిపేట,మే 31 :** ఎమ్మెల్సీ కవిత తాటాకు చప్పుళ్లకు బీజేపీ భయపడదని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బీజేపీపై కవిత చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. సామాజిక తెలంగాణ అని చెల్లెలు కవిత కొత్త నినాదం ఎత్తుకున్నదంటూ ఎద్దేవా చేశారు. 2014లో ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలకు మాత్రమే మంత్రి పదవులిచ్చారని.. ఆనాడు మీ నాన్నను ఎందుకు బీసీలకు పదవులు ఇవ్వలేదని అడగలేదని ప్రశ్నించారు. ఆనాడు సామాజిక న్యాయం ఎటు పోయిందని నిలదీశారు. అయినా తాటాకు చప్పుళ్లకు.. ఉడుత ఊపులకు బీజేపీ పార్టీ భయపడదని తెలిపారు. మంత్రివర్గంలో మహిళలకు అవకాశ ఇవ్వక పోతే ఎందుకు అడగలేద్నారు. గజ్వేల్‌లో రాణి అహల్యా హోల్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు జాగృతి సత్తా ఏంటో రాబోయే రోజుల్లో చూపిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని కవిత ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బీజేపీకి ఎనిమిది ఎంపీలు ఉంటే తెలంగాణ గురించి పార్లమెంట్‌లో ఒక్క అంశం గురించి మాట్లాడరని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు జాగృతి సత్తా ఏంటో రాబోయే రోజుల్లో చూపిస్తామని పేర్కొన్నారు. దీనిపై రఘునందన్ రావు స్పందించారు.

## సంపాదకీయం



# తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి

తెలంగాణ ఏర్పడి 11 ఏళ్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలున్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా ముమ్మందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

# పోరాటంలో నష్టం సాధారణమే

- జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదు
- వెంటనే వ్యూహాన్ని మార్చి పైచేయి సాధించాం
- ఎయిర్ నష్టాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్



**న్యూఢిల్లీ, మే 31 :** ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్ కొన్ని ఎయిర్ నష్టాలను చవిచూసినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ శనివారం అంగీకరించారు. అయితే, భారత్‌కి చెందిన 6 ఫైటర్ జెట్స్‌ని కూల్చేశామనే పాకిస్తాన్ వాదనల్ని మాత్రం ఆయన తిరస్కరించారు. అవి పూర్తిగా తప్పు అని చెప్పారు. తొలిసారిగా, సైన్యం భారత్ కొన్ని విమానాలు కోల్పోయినట్లు ధ్రువీకరించింది. పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణల్లో మొదటి రోజు ఎయిర్ నష్టాలను చవిచూసిన తర్వాత భారత్ తన వ్యూహాలను మార్చుకుందని, మూడు రోజుల తర్వాత పొరుగువారు కాల్పుల విరమణ ప్రకటించే ముందు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని స్థాపించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌహాన్ మాట్లాడుతూ.. జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదని, అవి ఎలా, ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యమని చెప్పారు. తద్వారా సైన్యం తన వ్యూహాలను మెరుగు పరుచుకుని మళ్లీ దాడి చేయగలదని చెప్పారు. మే మొదటి వారంలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మంచి విషయం ఏంటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నాము, సరిదిద్దుకున్నాము, రెండో రోజుల్లో తర్వాత దాడిని మళ్లీ అమలు చేశాము. మేము మా అన్ని యుద్ధవిమానాలను సుదూర లక్ష్యాల వైపు నడిపామని అన్నారు. మే 7, 8, 10 తేదీల్లో పాకిస్తాన్ లోకి వెళ్లి వారి వైమానిక స్థావరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, మే 10న అన్ని రకాల ఆయుధాలతో అన్ని రకాల విమానాలను దాడులు చేశాయని చెప్పారు. అయితే, ఘర్షణ సమయంలో పాకిస్తాన్‌కి చైనా నుంచి వాస్తవ సహాయం లభించలేదని వెల్లడించారు. పాక్‌తో ఘర్షణ ఆగిపోయినప్పటికీ, మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఖచ్చితంగా నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని ఆయన చెప్పారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ప్రస్తుతం ఆసియా-పసిఫిక్ భద్రతా శిఖరాగ్ర సమావేశమైన షాంగ్రిలా డైలాగ్‌కు హాజరవుతూ సింగపూర్‌లో ఉన్నారు. దీనికి ముందు, మే 11న జరిగిన మీడియా సమావేశంలో భారత వైమానిక దళం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్, ఎయిర్ మార్షల్ ఎకె భారతి, ఆపరేషన్ సిందూర్ సమయంలో విమాన నష్టాల గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, 'పోరాటంలో నష్టాలు ఒక భాగం' అని పేర్కొన్నారు, అయితే అన్ని ఐఎఎఫ్ పైలట్లు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చారని ధృవీకరించారు. ఇదే విషయంపై భారత వాయుసేనలో డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతీ గతంలోనే స్పందించారు. నష్టం జరగడమనేది పోరాటంలో భాగమేనన్నారు. అయితే, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని చెప్పారు. తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై సాయుధ దళాలు ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఎయిర్ మార్షల్ ఈ విధంగా స్పందించిన సంగతి తెలిసిందే.

# రఫేల్ కూలిందా? లేదా? చెప్పాలి

- సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
- ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ, మే 31:** చైనా, పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్ఠం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్‌ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# శశిథరూర్ దౌత్య విజయం

## కొలంబియా సంతాప ప్రకటన వెనక్కు

**న్యూఢిల్లీ, మే 31:** ఉగ్రవాదంపై పాక్ వైఖరిని ఎండగడుతూ కొలంబియాలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందం దౌత్యం ఫలించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వం తాజాగా యూటర్న్ తీసుకుంది. పాక్‌కు తెలియజేసిన సంతాప ప్రకటనను వెనక్కి తీసుకుంది. దీనిపై కొలంబియా టీమ్‌కు సారథ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత శశిథరూర్ సంతోషం వ్యక్తం చేసింది. అప్పట్లో పాక్‌కు సంతాపం తెలుపుతూ కొలంబియా చేసిన ప్రకటనపై శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. శశిథరూర్ బృందం తమ పర్యటనలో భాగంగా కొలంబియా విదేశాంగ ఉప మంత్రి రోసా యెలాండ్ విల్లావెసెన్సియోతో భేటీ- అయింది. పహల్గాం ఉగ్రదాడి, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వివరాలను సమగ్రంగా తెలియజేసింది. దీంతో పరిస్థితులపై తమకు పూర్తి అవగాహన వచ్చినట్టు- యెలాండ్ ప్రకటించారు. పాక్‌పై చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్టు- తెలిపారు. కొలంబియా నిర్ణయంపై గన్ క్లబ్‌లో జరిగిన ది కొలంబియా కౌన్సిల్ ఆన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, సెలెక్ట్ పొలిటికల్ అనాలసిస్ట్ అండ్ డిఎ÷-లొమేట్స్ సమావేశంలో శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.






# పాక్ 600 డ్రోన్ల ప్రయోగం.. అన్నింటినీ కూల్చేశాం

**అహ్మదాబాద్, మే 31 :** ఆపరేషన్ సిందూర్ (సమయంలో పాకిస్థాన్ 600కు పైగా డ్రోన్లు ప్రయోగించినట్టు- బీఎస్ఎఫ్ గుజరాత్ ఐజీ అభిషేక్ పాఠక్ సంచలన విషయం వెల్లడించారు. అయితే వాటన్నింటినీ భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లు విజయవంతంగా కూల్చేసినట్టు చెప్పారు. పౌరులకు కానీ, సెక్యూరిటీ సిబ్బందికి కానీ ఎలాంటి హాని కలుగకుండా డిఫెన్స్ మెకానిజం అద్భుత పనితీరు ప్రదర్శించిందని గాంధీనగర్‌లో మీడియాతో శనివారంనాడు మాట్లాడుతూ చెప్పారు.

# 10న భారత్ బంద్

## మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల

**రాయ్‌పూర్, మే 31:** వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు- పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళ్తున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లూ వీరమరణం పొందుతున్నారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు- పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు- రివార్డు ఉందని తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం
1 జూన్ 2025




## అసలు తెలంగాణ అంటే ఏమిటి.?


'తెలంగాణ'..అనే ఈ పదానికి పుట్టుక ఎక్కడ అని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే.. చాంతాడంత ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.శాసనాలు, సంస్కృతి ఆధారంగా భిన్న కథనాలు ప్రాచుర్యంలో ఉ న్నాయని తేలింది.!





# నాటి త్రిలింగ దేశమే నేటి తెలంగాణ

'తెలంగాణ' పేరు.. చరిత్ర.. 'శ్రీశైలం.. కాళేశ్వరం.. ద్రాక్షారామం'.. ఈ మూడు దేవాలయాల మధ్య భూభాగాన్ని కాకతీయులు పాలించిన ప్రాంతం 'త్రిలింగ దేశం'! తెలుగు మాట్లాడే కాకతీయుల రాజ్యం. 'తెలుగు దేశం ం ఆణెం' అంటే దేశం, కాలగమనంలో "తెలంగాణ" అనే పదంగా మారింది.!



## 'ఓ కొడుకా.. మన నేల 'తిలంగాణ'!

"మన రాజుకు అదృష్టం బాగాలేక యుద్ధంలో ఓడిపోతే, మనం పడవల్లో తూర్పు దిక్కున ఉన్న ఈ సువర్ణ భూమికి వచ్చాం.." అని చరిత్ర పరిశోధకురాలు, సీనియర్ జర్నలిస్టు డీపీ అనురాధ రచించిన 'జగము నేలిన తెలుగు' పుస్తకంలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.! ఈ జోలపాట 'మన్' భాషలో సాగుతుంది. దీనికి ఆమె తెలుగు అనువాదం చేశారు. 'మన్' సాహిత్యం, భాష, సంస్కృతి, చరిత్రపై పరిశోధన చేస్తున్నప్పుడు.. 'తిలంగాణ' అనే పదం కనిపించినట్లు అనురాధ పేర్కొంటారు. దాదాపు క్రీ.శ. ఐదో శతాబ్దం నుంచే ఈ పాట మియన్మార్‌లో ప్రచారంలో ఉన్నట్లు తన పరిశోధనలో తెలిసిందంటారు. అంటే..అంతకుముందే ప్రజలు అక్కడికి వలస వెళ్లి ఉంటారని భావిస్తున్నట్లు చెబుతారు. కానీ.. తాము చైనా నుంచి వలస వచ్చినట్లు అక్కడి ప్రజలు తనతో చెప్పారని అనురాధ అన్నారు.'తెలంగాణ' అనే పదం కేవలం గోదావరి నదీ పరివాహక ప్రాంతానికే పరిమితం కాకుండా.. 'మన్' సాహిత్యంలోనూ కొన్ని శతాబ్దాలుగా వినిపిస్తోంది.. కనిపిస్తోందని దీన్నిబట్టి తెలుస్తోంది.!


## 'మియన్మార్' జోల పాటలో ఎందుకు వినిపిస్తుంది?

'ఓకూన్ సమయా తిలంగాణ దేసటోన్ మొన్ సమొన్ కౌ సా..' ఇలా సాగే జోలపాట మియన్మార్ దేశంలోనిది. ఇందులో 'తెలంగాణ' పదం వినిపిస్తుంది. ఇది దాదాపు ఐదో శతాబ్దం నుంచే ప్రాచుర్యంలో ఉంది.ఈ పూర్తి జోలపాటకు అర్థం..

## తర్వాత కాలంలో తెలుంగాణపురమే తెల్లాపూర్‌గా మారి ఉండవచ్చు.?

గోదావరి పేరు నుంచి పుట్టుక.. 14, 15వ శతాబ్దాలకు చెందిన శాసనాలలో తెలంగాణను పోలిన పదాలున్నాయి.కేవలం శాసనాల పరంగానే కాకుండా సంస్కృతి ఆధారంగానూ తెలంగాణ పదం పుట్టిందని మరికొందరు చరిత్రకారులు చెప్పేమాట.ప్రముఖ చరిత్రకారుడు, తెలుగు పండితుడు సంగంభట్ల నర్సయ్య రాసిన 'తెలివాహ గోదావరి' పుస్తకంలో తెలంగాణ పదం పుట్టుకకు, సంస్కృతి ఏ విధంగా కారణమైందో వివరించారు.గోదావరి నది మధ్య ప్రాంతంలో తెలంగాణ సంస్కృతికి బీజం పడింది.గోదావరి నదికి 'తెలివాహ' అనే పేరు ఉంది. తెలివాహ నది ఒడ్డున మొదలైన జాతి కావడంతో తెలింగాణ.. కాలక్రమంలో తెలంగాణగా మారిందని సంగంభట్ల నర్సయ్య చెబుతున్నారు."ఒక జాతి పుట్టక రెండు, మూడు వేల కిందటే మొదలవుతుంది. తెలంగాణకు క్రీ.శ. ఒకటో శతాబ్దంలోనే బీజం పడింది. 'తెలివాహ' నదితో తడిచిన నేల ఇది. సాధారణంగా తడిచిన నేలను 'మాగాణి' అంటాం. తెలి, మాగాణం.. ఈ రెండు పదాలు కలిపి తెలింగాణగా మారింది. రెండు పదాలు కలిసినప్పుడు 'మ'కారం సున్నాగా మారుతుంది. అంతేకాదు, తెలింగాణలో మాట్లాడే భాష కాబట్టి తెలుంగు భాష.. తర్వాత తెలుగు భాషగా మారింది." అని సంగంభట్ల నర్సయ్య చెబుతున్నారు.ఈ విషయంలో ఎంతో పరిశోధన చేసిన తర్వాత 'తెలివాహ గోదావరి' పేరిట పుస్తకం రచించినట్లు పేర్కొంటున్నారు.

### మరి.. సాహిత్యంలో దీని ప్రస్తావన ఉందా..?



సాహిత్యంలోనూ తెలంగాణ పదాన్ని పోలిన ప్రస్తావన కనిపిస్తుందని మరో చరిత్రకారుడు డి.సూర్యనారాయణ మాటల్లో వినొచ్చు.. "11వ శతాబ్దంలో కేతన రాసిన దశకుమార చరిత్ర అనే పుస్తకంలో తెలంగాణ పదాన్ని పోలిన ప్రస్తావన ఉంది. ఇందులో 'తెలుంగరాయ' అనే పదం వాడారు. అంటే తెలుగు రాజు అని అర్థం చెప్పవచ్చు.అంతేకాదు, తెలింగాణ అనే పదాన్ని 'గియాసుద్దీన్ తుగ్లక్' వాడారు. 1323లో వచ్చిన నాణేలపై ఇది కనిపిస్తుంది" అని సూర్యనారాయణ చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదకొండేళ్లవుతున్నా, ఆ పదం పుట్టుక ఎన్నో వందల ఏళ్ల కిందటే జరిగిందని చరిత్రకారులు చెబుతున్నారు.ఈ విషయంలో మరిన్ని పరిశోధనలు జరుగుతున్నట్లు వారు చెప్పారు.

## తెల్లాపూర్ శాసనమే మొదటిదా?

ఒక చరిత్రకు సంబంధించి ఆనవాళ్లను శాసనాలు తెలియజేస్తాయి. గతంలో పాలించిన రాజులు, వారి ఆస్థానంలో పనిచేసేవారు, సామంతులు వేయించిన శాసనాల ఆధారంగా చరిత్ర మనకు వెలుగులోకి వస్తుంటుంది.అదే క్రమంలో 'తెలంగాణ' పదం పుట్టుకకు సంబంధించిన చరిత్రను కొన్ని శాసనాల ఆధారంగా చెబుతున్నారు చరిత్రకారులు.ఈ విషయంలో మనకు అందుబాటులో ఉన్నది 'తెల్లాపూర్ శాసనం..' హైదరాబాద్‌కు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో తెల్లాపూర్ గ్రామం మధ్యలో ఈ శాసనం కనిపిస్తుంది.అందులో 'తెలుంగణపురం' అని రాసి ఉంది. దీన్ని విశ్వకర్మ వంశస్థులు నాగోజు, అయ్యలోజు, వల్లభోజులు వేయించినట్లు శాసనం చెబుతోంది.24 లైన్లలో ఈ శాసనం ఉంది. ఇందులోని 13వ లైనులో 'తెలుంగణపురం' అనే పదం ఉంది.దీన్ని 1418 సంవత్సరం జనవరి 8న వేయించినట్లుగా శాసనంపై ఉంది. శ్రీరంగంలోని తామ్రపత్రంలో తెలంగాణ ప్రస్తావన తెల్లాపూర్ శాసనం కంటే ముందుగానే శ్రీరంగంలో లభించిన తామ్రపత్రంలో తెలంగాణ పదాల ప్రస్తావన ఉందని చరిత్రకారులు చెబుతున్నమాట.దీనిపై 'కొత్త తెలంగాణ చరిత్ర' బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ చెబుతున్న వివరాలివీ.. "తెల్లాపూర్ శాసనం కంటే 60 ఏళ్లకు ముందే శ్రీరంగంలో వేయించిన తామ్రపత్రంలో తెలంగాణ ప్రస్తావన ఉంది.ముసునూరి నాయకుడైన కాపయ నాయకుడి అల్లుడు ముప్ప నాయకుడు 1358లో ఈ తామ్రపత్రం రాయించారు. ఇది శ్రీరంగంలోని రంగనాయకులు ఆలయంలో లభించింది. ఆరు రాగి రేకులపై ఈ శాసనం రాసి ఉంది. మొదటి రేకులో మొదటి వైపు 8, 10 పంక్తులలో 'తిలింగణామా, తిలింగాణా' అని పదాలు ఉ న్నాయి. ఈ రెండు పదాలు ఒక దేశాన్ని సూచించేలా ఉన్నాయి. తిలింగ అంటే తెలుగు, ఆణెము అంటే దేశము లేదా ప్రాంతం. తెలుగు, ఆణెము కలిసి తిలింగాణ అయింది. రాను రాను వాడుక భాషలో 'తెలంగాణ'గా మారిందని చెప్పవచ్చు. ఈ శాసనంలో ముప్పనాయకుడు దానం చేసిన ప్రాంతాల పేర్లు ఎక్కువగా ఉంది. ఇందులో సరిహద్దులు చెబుతూ, ఈ దేశంలో ఆ గ్రామాలు ఉన్నాయని చెప్పారు.ఒకప్పుడు కాకతీయ సామ్రాజ్యంలో శ్రీరంగం అంతర్భాగంగా ఉండేది. అప్పట్లో ఒక దేశంగా ఉండే భూభాగాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీరంగంలో రాయించారని చెప్పవచ్చు.తెల్లాపూర్‌లో 1418లో వేయించిన శాసనంలో మధ్యలో ఒక చోట 'తెలుంగాణపురాన' అని ఉంది.ఇది ఫిరోజ్ షా కాలం నాటిది. ఫిరోజ్ షా భార్యకు బంగారు గాజుండల గొలుసును పోచోజు, నాగోజు, మల్లోజు, అయ్యలోజు చేయించి కానుకగా ఇచ్చారని శాసనం చెబుతోంది.తెలంగాణలో ఇది గ్రామాన్ని సూచించే విధంగా ఉంది.



## 'తెలంగాణ' అనే పదం.. ఇప్పుడు ఒక ప్రత్యేక భౌగోళిక వ్యక్తిత్వంగా..

రాష్ట్రంగా.. అస్తిత్వ కేతనంగా..ఒక జాతి ప్రతీకగా ఉంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో 'తెలంగాణ' అనే పదం 'సామూహిక శక్తి సంకేతం'గా.. సింగిల్ లైన్ ఎజెండాగా..సకల జనులనూ ఉద్దీపింప చేయగలిగింది. 1905లో భారత దేశంలో 'వందేమాతం' నినాదం ఎంత బలమైన ఐక్యతా స్ఫూర్తిని ప్రజల్లో రగిలించిందో..'జై తెలంగాణ' అనే నినాదం అంతే సంఘటిత వైఖరిని 'తెలంగాణ ప్రజలందరి'లో పాదుకొల్పిందనే చెప్పాలి.!




నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



భారతదేశ 29వ రాష్ట్రమైన తెలంగాణ ఆవిర్భావానికి 11 సంవత్సరాలు.'జూన్ 2' రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన సుదీర్ఘ పోరాటం మరియు ప్రయత్నాలను అందరికీ గుర్తు చేస్తుంది. తెలంగాణ అంతటా, ఈ సందర్భాన్ని సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, నివాళులతో జరుపుకుంటారు. ప్రభుత్వ కార్యాలయాల నుండి పాఠశాలలు మరియు ఇళ్ల వరకు, ప్రజలు 2025 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గర్వంగా గౌరవిస్తారు.!ఇది తెలంగాణ ప్రజలకు గర్వకారణమైన రోజు. గుర్తింపు, స్వయం పాలన కోసం తీవ్రంగా పోరాడిన ప్రాంతం యొక్క గుర్తింపు మరియు పురోగతికి తెలంగాణ దినోత్సవం ప్రతీక. రాష్ట్ర సాధన ఉద్యమ వీరులను స్మరించుకోవడంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పాల్గొంటారు. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ, ఈ రోజు దాని పౌరులలో ఐక్యత, గర్వాన్ని బలపరుస్తుంది.!! 'విలీనం' నుంచి 'విభజన' వరకు..ఎన్నో ఉద్యమ కీలక ఘట్టాలను 'నేటి సాక్షి'లో సంక్షిప్త రూపంలో ప్రత్యేక కథనం.!!

- రాధారపు నర్సయ్య( నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో )



# నై తెలంగాణ టు జై తెలంగాణ

'విలీనం' నుంచి 'విభజన' వరకు.. ఎన్నో కీలక ఘట్టాలు

40 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం

### 2009..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఆయన దీక్షకు తెలంగాణ వాదులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి.తెలంగాణలో ఉద్యమం ఊపందుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి శ్రీకాంత చారి ఆత్మబలిదానం చేసుకున్నారు.కేసీఆర్ దీక్షతో తెలంగాణలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తెలంగాణ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని డిసెంబర్ 9 న కేంద్రం ప్రకటించింది.

### 2010..

తెలంగాణ ఏర్పాటుపై ఆంధ్ర ప్రాంతం నుంచి వ్యతిరేకత రావడంతో తెలంగాణ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం 'జస్టిస్ శ్రీకృష్ణ' కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీ రెండు ప్రాంతాలను సందర్శించి తన నివేదికలో ఆరు రకాల ప్రతిపాదనలు చేసింది.

### 2011-2012..

శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇరుప్రాంతాలను సంతృప్తి పరచలేకపోయింది. ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో తెలంగాణ రాజకీయ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఏర్పడింది. వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి మిలియన్ మార్చ్, సాగర హారం, ఛలో అసెంబ్లీ, సకల జనుల సమ్మె తదితర రూపాల్లో నిరసనలు తెలుపుతూ ఉద్యమాలు విస్తృతంగా సాగాయి.వివిధ రాజకీయ,ప్రజా సంఘాలు కలిసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశాయి.

### 2013:

హైదరాబాద్ రాజధానిగా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సీడబ్ల్యూసీ నిర్ణయానికనుగుణంగా 'తెలంగాణ బిల్లు'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

### 2014- 'నై తెలంగాణ' టు జై తెలంగాణ

అసెంబ్లీలో 'తెలంగాణ బిల్లు'పై చర్చ జరిగింది. బిల్లును వ్యతిరేకిస్తూ అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది.కానీ, వివిధ పార్టీల మద్దతుతో రాజ్యసభ, లోక్‌సభల్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.

## 'జూన్ 2' న తెలంగాణ

అధికారికంగా భారత దేశ 29వ రాష్ట్రంగా అవతరించింది. 2014లో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పడింది. రాష్ట్ర ఏర్పాటుకు దాని సుదీర్ఘ ప్రయాణం 1952లో ప్రారంభమై జూన్ 2, 2014న కె. చంద్రశేఖర్ రావు కొత్త రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో ముగిసింది.!!





పదకొండేళ్ల క్రితం సాకారమైన కల


## 'తెలంగాణ' రాష్ట్ర ఆవిర్భావం వెనుకున్న 'ముఖ్యాంశాలు' ఇవీ టూకీగా..

### 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటం

జూన్ 2... తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజు. 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం 2014లో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరింది. పదకొండేళ్లు పూర్తయ్యాయి.ఈ నేపథ్యంలో భారత్‌లో హైదరాబాద్ ప్రాంతం విలీనం అయినప్పటి నుంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు వరకు జరిగిన సుదీర్ఘ పోరాటాల్లో కొన్ని ముఖ్య ఘట్టాలను ఒకసారి గుర్తు చేసుకుందాం..



**1948** నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రం (ప్రస్తుత తెలంగాణ) పోలీస్ చర్యతో సెప్టెంబర్ -17న భారత్‌లో విలీనం అయింది. అప్పటి నుంచి 8 ఏళ్ల పాటు హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా కొనసాగింది.



**1973** ఇరు ప్రాంతాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఆరు సూత్రాల పథకాన్ని (సిక్స్ పాయింట్ ఫార్ములా) ప్రతిపాదించారు. దీనికి ఆంధ్రా, తెలంగాణ నేతలు అంగీకరించారు. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రాంతాల్లో ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలు ఆగిపోయాయి.



**1956** ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలిపి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇరు ప్రాంతాల నేతలతో చర్చలు జరిపింది. పెద్దమనుషుల ఒప్పందం (జెంటిల్ మెన్ అగ్రిమెంట్)తో హైదరాబాద్ రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక రక్షణలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది.



**2001** తెలుగు దేశం పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆ పార్టీ శాసన సభ్యుడు కె.చంద్రశేఖర్ రావు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా 'తెలంగాణ రాష్ట్ర సమితి' పార్టీని ఏర్పాటు చేశారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ తదితర మేధావులు కేసీఆర్‌కు మద్దతుగా నిలిచారు.



**1969** పెద్ద మనుషుల ఒప్పందంలోని రక్షణలు అమలు కావడం లేదని భావించిన తెలంగాణ ప్రజలు తొలిసారిగా ఉద్యమించారు. పోలీసుల కాల్పుల్లో 300 మంది చనిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా మర్రి చెన్నారెడ్డి 'తెలంగాణ ప్రజాసమితి' పార్టీని స్థాపించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం
1 జూన్ 2025


# ముంబయి విజయంలో బుమ్రా కీలక పాత్ర



**2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్- 2కు అర్హత సాధించింది. ముల్లాన్‌పుర్ వేదికగా శుక్రవారం గుజరాత్?తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గింది. నాకౌట్ మ్యాచ్‌లో ముంబయి విజయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో యంగ్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్‌ను పెవిలియన్ పంపి మ్యాచ్?ను మలుపు తిప్పాడు. దీనిపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందిస్తూ, బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.**

'ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బుమ్రాకు కరెక్ట్ టైమ్‌కు బంతినిచ్చాడు. తన బౌలింగ్‌లో సాయి సుదర్శన్ బాగా ఆడడం వల్ల, బుమ్రాను కాస్త ఆలస్యంగా దింపాడు. అయితే 14వ ఓవర్ వేయడానికి బుమ్రా రాగానే, అతడి బౌలింగ్ కోటా పూర్తైయ్యే వరకు మ్యాచ్ ముగియనట్లే అని నేను నా కుమారుడితో చెప్పాను. తను ఎందుకు అత్యుత్తమ బౌలరో ఈ మ్యాచ్?తో మరోసారి నిరూపించుకున్నాడు. ఇక సూపర్ ఫామ్?లో ఉన్న సాయి సుదర్శన్ కొద్ది సేపటికే ఔటవ్వడం మ్యాచ్?లో మరో టర్నింగ్ పాయింట్. నిజానికి ఈ మ్యాచ్‌లో గుజరాత్‌కు ఏదీ కలిసిరాలేదు' అని డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌తో పేర్కొన్నాడు.కాగా, ఈ మ్యాచ్‌లో 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్?లోనే మ్యాచ్ మలుపు తిరిగింది. నాలుగో బంతికి సూపర్ యార్కర్‌తో వాషింగ్టన్ సుందర్‌ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్‌లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్‌లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్?ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్?గా బుమ్రా ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.తాజా విజయంలో ముంబయి క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా పంజాబ్‌తో ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టు ఫైనల్‌లో ఆర్సీబీతో టైటిల్ ఫైట్‌కు అర్హత సాధిస్తుంది.






# ఐపీఎల్ కప్‌పై చర్చోపచర్చలు

ఐపీఎల్ ఫైనల్ కు చాన్నాళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేరింది. ఎప్పుడూ లేని విధంగా ఈ జట్టు కప్పు గెలవాలా లేదా అన్నదానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో భిన్నమైన మీమ్స్ వస్తున్నాయి. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చాలా సార్లు బ్యాడ్ లక్ పరిస్థితిని ఎదుర్కొంది. బెంగళూరు మొదటి నుంచి ఫేవరేట్ టీమే కానీ లక్ కలసి రాలేదు. కోహ్లీ లాంటి వజ్రం ఆ టీములో ఉన్నా .. స్టార్ ఆటగాళ్లు ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆశలు రేపడం.. తర్వాత ఓడిపోవడం కామన్ అయిపోయింది. చివరిగా 9 ఏళ్ల కిందట ఫైనల్ చేరారు. ఇప్పుడు మరోసారి అలాంటి అవకాశం ఉంది. క్వాలిఫయర్ లో ఏకపక్షంగా గెలిచి ఫైనల్ చేరుకున్నారు. ఇంకొక్క అడుగు వేస్తే టైటిల్ అందుకుంటారు. ఇప్పుడు ఐపీఎల్ ఫ్యాన్స్ మొత్తం రాయల్ చాలెంజర్స్ బెంగళూరే కప్ అందుకోవాలని అనుకుంటున్నారు. కనీసం కోహ్లీ కోసమైనా కప్ ఆ జట్టు గెలవాలని సగటు క్రికెట్ ప్రేమికుడు కోరుకుంటున్నాడు. అందుకే ఈ సారి ఫైనల్ రికార్డు స్థాయిలో వ్యూయర్ షిప్ సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. అన్ని జట్లపై ఈ టోర్నీలో బెంగళూరు మంచి ఆటతీరు కనబరిచిందని అంటున్నారు. అయితే హ్యూమనిటీ పేరుతో బెంగళూరును ట్రోల్ చేయడం మాత్రం నెటిజన్లు కొనసాగిస్తున్నారు. కాని ఐపీఎల్ లో ఆర్సీబీకి ఇప్పటి వరకూ ఎదురవుతున్న దురదృష్టాన్ని చూసి.. చాలా మంది భయపడుతున్నారు. ఆర్సీబీపై వ్యతిరేక ప్రచారాన్నీ ఖండిస్తున్నారు. అయితే విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం ఈ సాలా కప్ నమదే అనే కన్నడ నినాదాన్ని మాత్రం గట్టిగానే వినిపిస్తున్నారు.

# కోహ్లీ స్లెడ్జింగ్‌పై దుమారం

## ఓవరాక్షన్‌గా ఫీలౌతున్న అభిమానులు





ఎంతో కష్టపడి స్టార్ బ్యాటర్‌గా ఎదిగి భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి విరాట్ కోహ్లీ. ఆటపరంగా ఎలాంటి వంక పెట్టలేని క్రికెటర్ కోహ్లీ. కానీ ఆట కాకుండా మైదానంలో ఆడే సమయంలో సంబరాలు చేసుకోవడం ఒక్కోసారి శ్రుతిమించుతాయి. ఔటయిన ఆనందంలో.. గెలిచిన సంబరాల్లో కోహ్లీ ఒక్కోసారి చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. అలాంటి ప్రవర్తనతోనే తాజాగా మరో వివాదంలో కోహ్లీ చిక్కుకున్నాడు. ఓ యువ ఆటగాడిని స్లెడ్జింగ్‌కు పాల్పడడం తీవ్ర దుమారం రేపుతోంది.ఐపీఎల్ 2025 తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. పంజాబ్ కింగ్స్‌ను పూర్తిగా చిత్తుచేసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 8 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి సగర్వంగా ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. బౌలింగ్.. బ్యాటింగ్‌లో పూర్తిస్థాయిలో అదరగొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచింది. ఈ మ్యాచ్ గెలిచిన ఆనందంలో అందరూ ఉండగా విరాట్ కోహ్లీ మాత్రం వివాదంలో చిక్కుకున్నాడు.మొదటి ఇన్నింగ్స్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా 8వ స్థానంలో ముషీర్ ఖాన్ వచ్చాడు. క్రీజులోకి బ్యాటింగ్ సిద్ధమవుతున్న సమయంలో వెనుకాల కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ ముషీర్ ఖాన్‌ను ఉద్దేశించి హావభావాలతోపాటు అతడు కొన్ని కామెంట్లు చేశాడు. సర్ఫరాజ్ ఖన్ సోదరుడు ముషీర్ ఖాన్ బ్యాటింగ్‌కు దిగాడు.స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముషీర్ ఖాన్‌ను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'యేతో పానీ పిలతా హై' అంటూ స్లెడ్జింగ్ చేశాడు. ఇతగాడు నీళ్లు అందిస్తాడని కామెంట్ చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. అలా అంటూనే నీళ్లు తాగిస్తాడు అని హావభావాలతో వివరించాడు. చేతితో నీళ్లు తాగుతాడని వ్యక్తపర్చాడు. యువ ఆటగాడిని చులకన చేయడం లైవ్‌లో రికార్డు అయ్యింది. ఆ క్లిప్‌లు వైరల్‌గా మారాయి. ఒక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇలా యువ ఆటగాడిని చులకన చేయడం తీవ్ర వివాదంగా మారింది. కష్టపడి కింద స్థాయి నుంచి వచ్చిన విరాట్ కోహ్లీ ఎంతో గొప్ప క్రికెటర్‌గా ఎదిగాడు. గొప్ప ఆటగాడిగా.. కెప్టెన్‌గా రాణించిన విరాట్ కోహ్లీ ఇలా చేయడం సరికాదని నెటిజన్లు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ ఓవర్ యాక్షన్ తగ్గించుకోవాలని కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ యాక్షన్ కారణంగానే బెంగళూరు జట్టుకు ఇంకా ఐపీఎల్ ట్రోఫీ రాలేదని విమర్శలు చేస్తున్నారు.

# కొన్ని తప్పిదాలే కొంప ముంచాయి

## ఓటమిపై గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది. ఈ నాకౌట్ మ్యాచ్‌లో 5 సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మాజీ ఛాంపియన్ గుజరాత్‌ను 20 పరుగుల తేడాతో ఓడించింది. రెండో కప్ కొట్టాలన్న గుజరాత్ ఆశలకు ముంబై గండి కొట్టింది. దాదాపు 16 ఓవర్ల వరకు రేసులో ఉన్న గుజరాత్ టైటాన్స్ చివర్లో గాడి తప్పింది. జట్టు ఓటమిపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మ్యాచ్ అనంతరం పలు విషయాలు చెప్పాడు. జీటీ ఓటమికి కారణాలపై మాట్లాడుతూ, 3 క్యాచ్‌లు వదిలేయడం వల్ల బౌలర్లకు ఫీల్డింగ్ నుండి ఎలాంటి హెల్ప్ లభించలేదు. దాంతో బౌలర్ల మనోస్థైర్యం దెబ్బతింది. వారు కట్టుదిట్టంగా బంతులేసినా, లైఫ్ దొరికిన బ్యాటర్లు ఈజీగా పరుగులు రాబట్టడం మాకు మైనస్ అయిందని గిల్ తెలిపాడు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓటమిపై స్పందించాడు. ఎలిమినేటర్ మ్యాచ్ అద్భుతంగా జరిగింది. మేం మంచి క్రికెట్ ఆడాము. నేటి మ్యాచ్‌లో చివరి 3-4 ఓవర్లు మాకు కలిసిరాలేదు. అయినప్పటికీ ఇది అద్భుతమైన మ్యాచ్. ఆరంభం నుంచి బాగానే ఆడి పరుగులు రాబట్టాం. కానీ ఫీల్డింగ్ లో 3 క్యాచ్‌లు వదిలేయడం బౌలర్ల లయను దెబ్బతీసింది. దాంతో ముంబై బ్యాటర్లను జీటీ బౌలర్లు నియంత్రించలేకపోయారు. గుజరాత్‌పై నెగ్గిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్-2కు ఎంటరైంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్, క్వాలిఫయర్ 1లో ఓటమి చెందిన పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ముంబై, పంజాబ్ మధ్య జరిగే మ్యాచ్‌లో నెగ్గే జట్టు జూన్ 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. పంజాబ్ లోని ముల్లన్ పూర్ లో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ సూపర్ ఫిఫ్టీ (50 బంతుల్లో 81, 9 ఫోర్లు, 4 సిక్సర్లు), టాప్ స్కోరర్ గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ కృష్ణ, సాయి కిశోర్ చెరో 2 వికెట్లు తీశారు. ఛేజింగ్ లో ఓవర్లన్నీ ఆడిన గుజరాత్ 6 వికెట్లకు 208 పరుగులకే పరిమితమై 20 పరుగుల తేడాతో ఓడిపోయింది. జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ భారీ అర్ధ సెంచరీ (49 బంతుల్లో 80, 10 ఫోర్లు, 1 సిక్సర్లు)తో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. వాషింగ్టన్ సుందర్ సైతం (24 బంతుల్లో 48 పరుగులు) జట్టును గెలిపించేందుకు విఫల ప్రయత్నం చేశారు. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ కు 2 వికెట్లు దక్కాయి. గుజరాత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆదివారం జరిగే క్వాలిఫయర్ 2లో పంజాబ్ తో ముంబై తలపడుతుంది.



# రోహిత్ శర్మ దెబ్బకు రషీద్ ఖాతాలో చెత్త రికార్డ్



2025 ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్?లో గుజరాత్?పై ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో ముంబయి క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ (81 పరుగులు: 9%ఇ4, 4ఇ%6) ఈ మ్యాచ్?లో సూపర్ ఇన్నింగ్స్?తో రఫ్ఫాడించాడు. గుజరాత్ బౌలర్లను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకొని బౌండరీలు బాదాడు. ఈ నేపథ్యంలో స్పిన్నర్ రషీద్ ఖాన్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డ్ మూట గట్టుకున్నాడు. అదేంటంటే?ఈ మ్యాచ్?లో రషీద్ ఖాన్ తన నాలుగు ఓవర్ల స్పెల్?లో వికెట్ లేకుండా 7.80 ఎకనమీతో 31 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇందులో 9, 15వ ఓవర్లలో రషీద్ బౌలింగ్?లో రోహిత్ శర్మ రెండు చక్కటి సిక్స్?లు బాదాడు. 9వ ఓవర్లో స్వీప్ షాట్?తో బంతిని స్టాండ్స్?లోకి పంపిన రోహిత్, 15వ ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాదాడు. దీంతో ఈ మ్యాచ్?లో రషీద్ రెండు సిక్స్?లు సమర్పించుకున్నాడు.ఈ క్రమంలోనే ఐపీఎల్?లో సింగిల్ సీజన్?లో అత్యధిత సిక్స్?లు ఇచ్చిన బౌలర్?గా రషీద్ చెత్త రికార్డ్ మూటగట్టుకున్నాడు. ఇదివరకు ఈ రికార్డ్ పేసర్ మహ్మద్ సిరాజ్?పై ఉండేది. 2022 ఎడిషన్?లో సిరాజ్ 31 సిక్స్?లు ఇచ్చాడు. తాజా సీజన్?లో రషీద్ 33 సిక్స్?లతో సిరాజ్?ను అధిగమించాడు. దీంతో ఐపీఎల్?లో ఒక సీజన్?లో అత్యధిక సిక్స్?లు సమర్పించిన బౌలర్?గా రషీద్ నిలిచాడు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...










# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ

'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు- సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ- ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉ ంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ-వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ-జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటు-ంది.

# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ వార్తలు

ఫోటోలను చూసి కామెంట్స్

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు



- గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం
- నంది అవార్డులను ఏపి పునరుద్ధరించాలి
- నటుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి

ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయి-పోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న -టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయి-పోయింది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

## నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్

ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి -ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమిట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు. ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.



Printed, Published and Owned by K. SUDHAKAR, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
7 ఆదివారం 1 జూన్ 2025

# విత్తనపత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలి

- విత్తనపత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి,ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలి..
- విత్తన పత్తి రైతులకు న్యాయం చేయాలి
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల: జిల్లాలో సీడ్ పత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి మోకాల నిరసన చేపట్టగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పలు డిమాండ్లతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ గారి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించి జిల్లాలో జరుగుతున్న మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ. జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులు సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్ల ద్వారా అనేక రకాలుగా మోసపోతున్నారని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలను రైతులకు అందించకుండా మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు దోపిడీ చేయడమే కాక, రైతులకు అడ్వాన్సు పరంగా ఇచ్చే పెట్టుబడిని బాకీల ప్రకారం లెక్క కట్టి వడ్డీలు వసూలు చేయడంతో పాటు రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచడంలో, కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సకాలంలో రైతులకు మార్కెట్ రేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఇంకా న్యాయం జరకకపోతే త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టే విధంగా కలెక్టర్ గారు చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించి, సమావేశం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు,జమ్మన్న, గద్వాల,గట్టు,ధరూర్, మల్దకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, అలంపూరు నియోజకవర్గ కన్వీనర్ నాగేష్ యాదవ్, వీరేష్, వీరితో పాటు ఆయా మండలాల ఉపాధ్యక్షులు నజుముల్లా, ప్రేమ్ రాజ్, దయాకర్, ఆంజనేయులు మునెప్ప, మండల కార్యదర్శులు కృష్ణ,రాము, నాయకులు చిన్న రాముడు,ఆశన్న జమ్మన్న, కార్తీక్ నాగరాజు మరియు ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు



**నేటి సాక్షి నారాయణపేట మే 31 :** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో శనివారం 82వ జయంతి వేడుకలను మరికల్ సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నటశేఖర్ సూపర్ స్టార్ జయంతిని పురస్కరించుకొని ఇంద్ర గాంధీ చౌరస్తాలో కేక్ ను సంఘం ఎస్. బుచ్చన్న, సురిటి చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ సూపర్ స్టార్ నట శేఖర్ కృష్ణ ఎన్నో చిత్రాలను తీశారని, అట్టి చిత్రాలు శత దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో సూపర్ స్టార్ నటశేఖర కృష్ణ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఖదీర్ రాజు, ఆనంద్ సీమ శ్రీనివాసులు జోగు మల్లేష్ ప్రశాంతి బి. మల్లేష్,రాములు బోడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కల్పించాలి




**నేటి సాక్షి, నారాయణపేట, మే 31 :** ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,బీసీలు, గురుకుల గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అవకాశం కల్పించాలని సిపిఐ నారంపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .గురుకుల సొసైటీ .సాంఘిక సంక్షేమ హాస్టల్ కస్తూర్బా గాంధీ పాఠశాల . ఇంటర్మీడియట్. డిగ్రీ. కళాశాల మాడల్ హై స్కూల్ దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అడ్మిషన్ అవకాశం కల్పించగలరని, ప్రభుత్వం పేద విద్యార్థులకు కేటాయించినటువంటి సీట్లను పేదలకు ఏర్పాటు చేయాల, ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాలని ఎలాంటి అవకతవకాలు లేకుండా అడ్మిషన్ దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కొంతమంది రాజకీయ నాయకుల. పైరవకాలు చేస్తున్నటువంటి దరఖాస్తుల స్వీకరిస్తే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి .రాష్ట్ర విద్యాశాఖ అధికారి . విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని, కావున ఇటువంటి సంఘటనలకు చోటు చేసుకోకుండా ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, బిసి హెల్పర్ సొసైటీలో స్థానంలో వాళ్ళకి ఆన్లైన్ ద్వారా అన్ని విధంగా చర్యలు తీసుకోవాలి. మా దృష్టికి వస్తే ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన




**నేటి సాక్షి,నారాయణపేట, మే 31 :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పెద్ద చింతకుంట గ్రామ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గోవర్ధన్ గౌడ్ తెలిపారు. శనివారం పెద్ద చింతకుంట గ్రామం లో గ్రామస్తులతో గ్రామ యువకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే పారితోషికం ఇవ్వాలి

## జిల్లా ప్లానింగ్ అధికారికి తపస్ వినతి



**నేటి సాక్షి, నారాయణపేట,మే 31 :** ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ఇప్పటివరకు పారితోషకం చెల్లించలేదని వాటిని చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ యోగానంద్ ను కలిసి విన్నవించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్లానింగ్ అధికారికి సిపిఓ ఫోన్ చేసి మాట్లాడగా త్వరగా చెల్లించే ప్రయత్నం చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా కార్యదర్శి రవికుమార్, నారాయణపేట మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ, మండల బాధ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు




## పేట షి టీమ్ పోలీసులు

**నేటి సాక్షి, నారాయణపేట,మే 31 :** పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక ఉన్నత పాఠశాల, సమ్మర్ కోచింగ్ సెంటర్ లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... సమ్మర్ కోచింగ్ కు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అపరిచితులు అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. అలాగే ఇంటి నుండి పాఠశాలకు వచ్చి పోయే సమయంలో కొత్త వ్యక్తులను నమ్మరాదని అపరిచిత వ్యక్తుల పట్ల దూరంగా, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్కూల్లో, కాలనీలలో, బస్టాండ్ లో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే నారాయణపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు క్రీడలు ఆడాలని, క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుకుదనం, లీడర్ షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది.. సోకు కాంగ్రెస్ సర్కార్‌ది..!

- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేశ్
- మద్దతు ధర పెంచడంపై బీజేపీ నాయకుల హర్షణీయం..
- నరేంద్ర మోడీ ప్రభుత్వంలో రైతేరాజు
- పది సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు
- రుద్రంగిలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** కేంద్ర నిధులతో కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంటున్నది. సొమ్ము కేంద్రానిదైతే, సోకు రాష్ట్ర ప్రభుత్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేశ్ అన్నారు. శనివారం రుద్రంగి మండలకేంద్రంలో బిజెపి పార్టీ మండలఅధ్యక్షుడు కర్ణవత్తుల వేణు గోపాల్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్, మండల అధ్యక్షులు కర్ణవత్తుల వేణు గోపాల్ మాట్లాడుతూ... 14రకాల పంటలకు మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తూన్నామని అన్నారు. ప్రధాని మోడీ రైతుల పక్షపాతి అని మరోసారి ఋజువుచేసారని అన్నారు. పెట్టుబడి పెట్టిన ప్రతి రైతుకు 50% లాభాలు వచ్చే విధంగా ప్రణాళికతో రైతును రాజును చేసే ఆలోచనతో ఈ మద్దతు ధరలను పెంచడం, ఎరువుల పై సబ్సిడీని కేంద్ర ప్రభుత్వమే భరిస్తూ, రైతుపై భారం పడకుండా రైతును కాపాడటం హర్షణీయమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ నిధులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద నిధులు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కేంద్రప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే నిధులతో కాదని అన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని ఘాటుగా విరమర్శించారు. సిసిరోడ్లు,డ్రైనేజీలు.రైతువేదికలు,డంపింగ్ యార్డ్,స్మశాన వాటిక,హెల్త్ సబ్ సెంటర్లు,సన్నబియ్యం పంపిణీ ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయని కానీ వాటిని రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్టుగా గొప్పలు చెప్పుకుంటు పబ్బం గడుపుతున్నారని అన్నారు. అకాల వర్షాల వల్ల రైతుల ధాన్యం తడిసి ముద్దవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రధాని మోడీ మాత్రం రైతులకు మేలు జరగాలని మద్దతుధర పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్,తాళ్లపల్లి బాల కిషన్ రావు, గండి శ్రీనివాస్, అల్లూరి రవీందర్ , బోయ నర్సారెడ్డి, మీసాల రవీందర్,బోయిని రాజు,మొగుళ్ల శ్రీహరి, అక్కినపల్లి నరసింగరావు, గసికంటి వెంకటేష్ ,నేవూరి కిషన్, బాసని దయానందం, బల్గాం శ్రీధర్, మల్యాల శ్రీనివాస్ ,తర్రే నరసయ్య ,భూక్యా శ్రీనివాస్, భుక్య నరేష్, ధర్మా దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
1 జూన్ 2025


# మొక్కల పెంపకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

**జూన్ 5 వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 5 లక్షల మొక్కలు నాటే మెగా కార్యక్రమం విజయవంతంగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** :జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 5 లక్షల మొక్కలు నాటేలా మెగా కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల పెంపకం పై జిల్లా అటవీశాఖ అధికారి వివేక్, డ్వామా పి డి శ్రీనివాస ప్రసాద్, డి పి ఓ సుశీలదేవి సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మిషన్ హరితాంధ్రప్రదేశ్ వనం మనం కార్యక్రమంలో భాగంగా జూన్ 5 వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం లో మొక్కలు నాటే మెగా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం ప్రపంచీకరణ అనే థీమ్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమానికి ముందుగా జిల్లాలోని అన్ని మండలాలు మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణకు చాలా అవసరమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. కావున నాటే ప్రతి మొక్క బ్రతికేలా చూసుకోవాని తెలిపారు. అటవీశాఖ అధికారులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం మరియు ఇతర కార్యకలాపాలను సిద్ధం చేసుకొని లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను నాటేలా చూడాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ భూములలో రోడ్లకు ఇరు వైపుల మొక్కలు నాటడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఏపీడీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ పరిధిలో ఉన్న మండల గ్రామస్థాయిలో వివిధ రకాల మొక్కల పంపిణీకి సంబంధించిన సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. తోటల పెంపకంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు అధికారులు సమన్వయం చూసుకోవాలని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం సంబంధించి చిన్న గొట్టికల్లు , ఎర్ర వారి పాలెం మండలంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉ ంటుందని, అక్కడ నిమ్మకాయల తోటల పెంపకం ఉ ండేలా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగం కావచ్చు అని పిలుపునిచ్చారు

# మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు రెస్టారెంట్లు, బేకరీలలో తనిఖీలు

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు మరియు దాబాలలో నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు, బేకరీలు మరియు టిఫిన్ సెంటర్లును అకస్మిక తనిఖీలు నిర్వహించివారు, వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలును స్వాధీనం పరుచుకొని సుమారుగా 10,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు, బట్ట సంచులు వాడాలని తెలిపారు. దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి,లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని, మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేనిచో SWM -2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , హేమంత్, జవాన్ రమేష్ మరియు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఉద్యానవన శాస్త్రం విద్యార్థులు




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు రైతు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఉద్యానవన శాస్త్రం విద్యార్థులు సందర్శించారు. డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం అనంతరాజుపేట లో బీఎస్సీ ఉద్యాన శాఖ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ఉద్యాన కృషి అవగాహన మరియు అనుభవం కార్యక్రమంలో భాగంగా సినీ నిమ్మ పరిశోధన స్థానం తిరుపతి కేంద్రం పర్యటనలో భాగంగా సోమవారం వేమూరు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్పనాయుడు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పలు విషయాలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, పంచగవ్య పలు కషాయాల గురించి క్షుణ్ణంగా రైతు విద్యార్థులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటలు ముఖ్యంగా ఉద్యాన వన పంటలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో చేస్తే పెట్టుబడి తగ్గుతుందని ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మధుమతి, డాక్టర్ తనుజ డాక్టర్ కవిత , ఉద్యాన శాఖ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ ముఖ్యమంత్రి

**'సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ కృష్ణగారు హీరోగా నిలిచారు- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సైతం X వేదికగా కృష్ణ ఫోటో ముందు నివాళులు అర్పించారు. 'సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ కృష్ణగారు హీరోగా నిలిచారు. సినిమా రంగంలో అజాత శత్రువుగా పేరు పొందిన ఆయన టాలీవుడ్‌లో ఎన్నో ప్రయోగాలు చేసి సక్సెస్ అయ్యారు. నిర్మాతగా, దర్శకుడిగా, ఎడిటర్‌గా, స్టూడియో అధినేతగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించి, తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అల్లూరి పేరు చెబితే.. మనకు కృష్ణాగారే మదిలో మెదులుతారు. రాజకీయాల్లోనూ రాణించారు. నిర్మాతలు, కార్మికుల కష్టాల్లో అండగా నిలిచి పెద్ద మనసును చాటుకున్నారు. నాన్నగారికి అత్యంత ఆప్తులు అయిన కృష్ణ గారి జయంతి సందర్భంగా నివాళులు" అని తన పోస్టు పెట్టారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ రాములవారి పాదపూజములు



**నేటి సాక్షి,నారాయణపేట,మే 31:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ గ్రామంలో తువ్వ గట్టు రాముల వంక గుట్టకి స్వయంభుగా రాముల వారి పాదాలు నామాలు వెలిసినటువంటి శ్రీ శ్రీ శ్రీరాముల వారిని చూడడానికి బారులు తీరిన జనాలు, భక్తులు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## 1499 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్..**



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1499 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. శనివారం అన్నదాతలుగా వాసాల రవి భూలక్ష్మి దంపతులు, బావుసాయి పేట శ్రీనివాస్ గాయత్రి దంపతులు, సరిపెల్లి మల్లేశం లత దంపతులు, జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, పసుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు శనివారం ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట్ గ్రామ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కోరుట్ల మండలంలో 414 ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయ్యాయని,ఇందులో 5 గ్రామాల లబ్ధిదారులకు 114 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పంపిణీ చేశామని, మిగతా ఇండ్ల మంజూరి పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు వారి వారి గ్రామాలలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి హౌసింగ్ పి డి ప్రసాద్,ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడ గోశాలలోనీ 300 కోడె పిల్లల పంపిణీ

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**నేటి సాక్షి ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల, ( కోక్కుల వంశీ ) :** అర్హులైన రైతులకు ఆదివారం వేములవాడ తిప్పాపూర్ శ్రీరాజేశ్వర స్వామి గోశాల లోని 300 కోడె పిల్లలను ఆదివారం సాయంత్రం 3గంటల నుండి పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదార్ పాస్ బుక్ కలిగిన అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న చిన్న కోడె పిల్లలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు సంబంధిత పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు తదితర పత్రాలతో గోశాలకు రావాలని, కోడి పిల్లలను పొందిన రైతులు వాటి సంరక్షణను సక్రమంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## కొత్త మాధవరంలో పెన్షన్ల పంపిణీ



**నేటి సాక్షి ఒంటిమిట్ట మే 31:** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం లో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించడం జరుగుతుందని ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు ఒకటవ తేదీ ఆదివారం సెలవు రోజు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం 31వ తేదీ శనివారం పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నామన్నారు దాదాపు 100 శాతం పూర్తి ఏ విధంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## వృద్ధులకుఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందిస్తున్నాం



**నేటి సాక్షి ఒంటిమిట్ట మే 31:** పెండ్లిమర్రి లో ఉదయాన్నే వృద్ధులకు పెన్షన్ ఇంటి వద్దకు వెళ్లి అందించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి లక్ష్మిపతి తెలియజేశారు ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒక్కరోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 31 తేదీన అందరికీ పెన్షన్ అందజేస్తున్నామని ప్రతి ఒక్కరి అవకాశాన్ని సద్విని చేసుకోవాలని తెలియజేశారు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## పూజా భజన కార్యక్రమాలు



**నేటి సాక్షి ఒంటిమిట్ట మే 31:** ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి భజన మండలి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాల భజన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లా భజన మండలి జిల్లా అధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది స్వామివారి సన్నిధిలో శ్రీరాముని కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి భక్తినీ చాటుకున్నారు ఈ భజన కార్యక్రమానికి భజన మండలి కార్యకర్తలు కడప నాగయ్య, సాలాబాద్ అచ్చమ్మ, నరసింహులు, హార్మోనిస్ సుబ్బరాయుడు, మునియ్య, కాటయ్య పాల్గొన్నారు

## అక్కల సత్యనారాయణకు ఘన సన్మానం

### మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి, నారాయణపేట,మే 31 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరవనీయులు పెద్దలు శ్రీ అక్కల సత్యనారాయణ శ్రీమతి అక్కల వరలక్ష్మీ గార్ల 50వ వివాహ మహోత్సవ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ నియోజకవర్గ సభ్యులు గౌరవ శ్రీ డా"వాకిటి శ్రీహరి , కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమ సుందర్ , పూజ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కృషితో కోరుట్లలో జవహర్ నవోదయ పాఠశాల

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కృషి వల్ల రెండు 'కేంద్రీయ నవోదయ విద్యాలయులు' మంజూరు అయ్యాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ఒకటైన జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయడం అనేది ప్రతిష్టాత్మకమైన నిర్ణయమని..ఈ సందర్భంగా ఎంపీ. అర్వింద్ కి కోరుట్ల నియోజకవర్గ ప్రజల తరుపుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అది కూడా ఈ విద్యా సంవత్సరమే తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహించాలని జవహర్ నవోదయ ఉమ్మడి కరీంనగర్ ప్రిన్సిపల్ కు జవహర్ నవోదయల హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ గోపాలకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు కానున్న నవోదయ పాఠశాలకు కోరుట్ల పట్టణం శివారులో గల జంబిగద్దే ప్రాంతంలోని 923 సర్వే నెంబర్ లో 30 ఎకరాలు కేటాయించారని, ప్రస్తుతానికి నవోదయ స్కూల్ విద్యా సంవత్సరం ఈ సంవత్సరం ప్రారంభం అవ్వడంతో తాత్కాలిక భవనంగా కోరుట్ల పట్టణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ తో పాటు నెల క్రితం వరకు కొనసాగిన అగ్రికల్చర్ బీఎస్సీ హానర్స్ విద్యార్థులు ఉన్న భవనాన్ని కేటాయించడమే కాకుండా తాత్కాలిక భవనం మరమ్మత్తుల కోరకు తన ఎంపీ నిధులనుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజల పక్షాన



ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# సర్కారు బడిని బలోపేతం చేద్దాం- టీఎస్ యుటిఎఫ్

### తరగతికొక ఉపాధ్యాయున్నీ నియమించాలి




**నేటి సాక్షి, బెజ్జంకి:** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచుదామని, సర్కారు బడిని బలోపేతం చేద్దామని టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ పిలుపునిచ్చారు.శనివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన 'బడిబాట ప్రచార జాతా' 4వ రోజు బెజ్జంకి మండల కేంద్రం చేరుకోవటం జరిగింది. మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలీ అహ్మద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ ప్రయోజనాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం కోసం ఒక ప్రచార యాత్రను చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత, ప్రభుత్వ యంత్రాంగం అంతా సంకల్పించాల్సిన అవసరం ఉన్నదని గుర్తు చేశారు. మంచి సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని, వాటి ద్వారా మాత్రమే విలువలతో కూడిన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం బోధిస్తున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పాఠశాలకు కావలసిన సౌకర్యాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించాలని కోరారు. అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి తప్పెట్ల యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పడిపోతుందన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం బడిబాటను ముందుగానే ఏర్పాటు చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి కృషి చేస్తుందన్నారు.బాధ్యతయుత గల సంఘముగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు 26 మండలాల్లోని 73 గ్రామాల్లో నీ విద్యార్థుల తల్లి దండ్రులను, యువకులను, ప్రజా ప్రతినిధులను కలిసి పాఠశాలల బలోపేతం కోసం వారి అభిప్రాయాలను స్వీకరిస్తామని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడంతోపాటు ఉదయం అల్పాహారం సాయంత్రం స్నాక్స్ విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ వలీ అహ్మద్ మరియు తప్పెట్ల యాదగిరి తో పాటు కోశాధికారి ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శి కే కనకరాజు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ కృష్ణ, బొంబాయి శ్రీను, జే రమేష్ మరియు సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, సిపిఎం మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య , బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి అంతా మంచే జరగాలని వేడుకోలు.



**నేటి సాక్షి,నారాయణపేట, మే 31 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి షాద్ నగర్ టోల్ గేట్ వద్ద కారు స్వల్ప ప్రమాదంకు గురికావడంతో నియోజకవర్గ ప్రజలు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ శ్రేణులు కలవరపడగా, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నిత్యం కొలిచే భక్తుల కొంగు బంగారం పడమటి ఆంజనేయస్వామి ఆశీస్సులతో ఎలాంటి ఒత్తిడి నైనా అవలీలగా ఎదుర్కొంటారని, ఇక మీదట ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎమ్మెల్యే తోపాటు ఆయన కుటుంబానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని మక్తల్ కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు కోరారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు ఆకాంక్షించే ఎమ్మెల్యే...వందల సంఖ్యలో ప్రమాదాలకు గురైన వారికి అండగా నిలిచారని, స్వయంగా తన చేతుల మీదుగా క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తీసుకెళ్ళి వైద్యం చేయించిన సంఘటనలు కోకొల్లలు అని గుర్తు చేసుకున్నారు. పడమటి ఆంజనేయస్వామి దీవెనలు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి ఎల్లప్పుడూ ఉంటాయని, అనుక్షణం హనుమంతుడు నీడలాగా ఆయన వెంబడి ఉండి కాపాడాలని వేడుకున్నారు. పూజల్లో పాల్గొన్నవారిలో మాజీ ఉప సర్పంచ్ కట్టా సురేష్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, నేతలు మందుల నరేందర్, కావలి ఆంజనేయులు, కావలి రాజేందర్, బోయ వెంకటేష్, బహదూర్, కల్లూరి గోవర్ధన్, పంచలింగాల నాగేష్, ఆనంద్, బోయ నరసింహ, బ్యాగరి సురేష్, శేఖర్, నరసింహ, శ్రీనివాసులు, వెంకటేష్ , విజయ్ గౌడ, అఫ్రోజ్, ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ భారతిపై జిల్లా రెవెన్యూ అధికారులతో సమీక్ష

### జూన్ -3 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు
### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




**నేటి సాక్షి - జగిత్యాల :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఐ డి ఓ సి మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ 'భూ భారతి'పై సమీక్ష సమావేశం నిర్వహించారు.భూ భారతి గ్రామ సభల్లో రెవెన్యూ సమస్యలని పరిష్కరించాలని- జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో తహసిల్దార్ లతో జరిగిన సమీక్ష సమావేశం లో కలెక్టర్ ఆదేశించారు. జూన్ 3 నుండి 20 వరకి జగిత్యాల అన్ని మండలాల్లో ఊరూరా జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో అన్ని రకాల భూ సమస్యలని పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశానికి ముందే రెండు రోజులు గ్రామాల్లో ప్రచారం చేసి , దరఖాస్తు ఫారం లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.తహసిల్దార్ , నాయబ్ తహసీల్దారు రెండు టీం లుగా ఏర్పడి ఎప్పటికపుడు అన్ని రకాల భూ సమస్యలను పరిశీలించి విచారణ చేసి తగు ఉత్తర్వులు జారీ కోసం నిర్దేశిత సమయంలో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టరు బీ.ఎస్. లత, జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవో లు, జగిత్యాల జిల్లా.మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావార్లు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి వాలీబాల్ క్రీడ ఉచిత శిక్షణ శిబిరం



**నేటి సాక్షి - ధర్మపురి ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వాలీబాల్ శిక్షణ కేంద్రం నేటితో ముగియడం జరిగింది. శిక్షకులు మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగిన ఇట్టి శిక్షణ కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి మరియు పట్టణం నుండి 7 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు గల 62 మంది బాల బాలికలు ఇట్టి శిక్షణ శిబిరంలో నెలరోజుల పాటు శిక్షణ పొందడం జరిగింది. అదేవిధంగా ఇట్టి శిక్షణ శిబిరం జరుగుతున్నన్ని రోజులు నాకు సహకరించిన DYSO రవికుమార్ ,జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గురిజాల బుచ్చి రెడ్డి,పిల్లల యొక్క తల్లిదండ్రులకి,మార్నింగ్ వాకర్స్ కి గొల్లపల్లి PHC నుండి వచ్చిన ఆశావర్కర్లకి ప్రత్యేక ధన్యవాదములు. ఇట్టి ముగింపు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గురజాల బుచ్చిరెడ్డి గొల్లపల్లి మండలం వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మండల జగన్ శిక్షకులు తాండ్ర పవన్ క్రీడాకారుల తల్లిదండ్రులు చెవులమద్ది గంగాధర్ నేరెళ్ళ మహేష్ కట్కూరి సతీష్ మార్నింగ్ వాకర్స్ కానిస్టేబుల్ తిరుపతి సార్ ఏనగందుల రమేష్ అనగందుల గణేష్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం హానికరమని అవగాహన ర్యాలీ

**నేటి సాక్షి - జగిత్యాల :** ప్రపంచ ధూమపానం వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని జగిత్యాల ఐడిఓసి కార్యాలయం నుండి ఐఎంఏ హాల్ వరకు ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దినాన్ని ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ధూమపానం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, మరియు ఈ వ్యసనాన్ని వదిలేసేందుకు ప్రోత్సహించ డమన్నారు. ధూమపానం... అనేది కేవలం ఒక అలవాటు కాదు, అది మన ఆరోగ్యాన్ని నాశనం చేసే ఒక మానసిక, శారీరక బానిసత్వం అని వివరించారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ధూమ-పానంతో కలిగే నష్టాల గురించి వైద్య సిబ్బంది ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ అర్చన మాట్లాడుతూ సిగరెట్, గుట్కా, బీడీ వంటి పదార్థాల్లో నికోటిన్ అనే విషపదార్థాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల క్యాన్సర్, హార్ట్ అటాక్, స్ట్రోక్, నోటి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయి. పాసివ్ స్మోకింగ్ వల్ల ధూమపానం చేయని వారు కూడా అంటే ధూమపానం సేవించే వారి పక్కన ఉన్న వారు కూడా బలవుతుంటారు ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు. ధూమపానం వ్యసనానికి బానిస అయిన సమాజం: మన దేశంలో ప్రతి



సంవత్సరం లక్షలాది మంది ఈ వ్యసనంతో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ఎంత అవగాహన కల్పించినా, ఇంకా ఈ వ్యసనం నుండి బయటపడలేని వారు అనేకమంది. అనంతరం ఐఎంఏ హాల్లో జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచే విధంగా ఆరోగ్య సిబ్బంది కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కోటగిరి సుధీర్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, డిపిఓ రవీందర్, ఏ ఎం ఓ సత్యనారాయణ, ఆరోగ్య విస్తీర్ణం అధికారులు శ్రీధర్, రాజేశ ఎన్ సి డి కోఆర్డినేటర్ లు మురళీధర్, శ్యామ్ ,హెల్త్ ఎడ్యుకేటర్ కటుకం భూమేశ్వర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే తమ ధ్యేయం

**టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి**

## అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అమలు సర్క్యులర్ జారి

**నేటి సాక్షి,నారాయణపేట, మే 31 :** నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే తమ ధ్యేయమని టి యు డబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టు పిల్లల ఉచిత విద్య అమలుకు సంబంధించి టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో శనివారం డీఈవో గోవిందరాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డిఇఓ జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అమలుకు సంబంధించి సర్క్యులర్ ను యూనియన్ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.నారాయణరెడ్డి మాట్లాడుతూ అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టు మొదటి పిల్లలకు 100 శాతం రాయితీ... రెండవ వాళ్లకు 50 శాతం ఫీజు రాయితీ ఉ ంటుందన్నారు. ఈ అవకాశాన్ని అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని... ఇప్పటికే యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రథమ మహాసభ ను సుమారు 200 మంది పైచిలుకు జర్నలిస్టులతో నిర్వహించామని...త్వరలోనే ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యులు రఘు గణప, నక్క శ్రీనివాస్, విద్యా శాఖ కన్వీనర్ ఆకుల రాజేష్, హెల్త్ కన్వీనర్ సంజీవ ప్రకాష్, యాదగిరి ప్రవీణ్, నరసింహా, ప్రచార కార్యదర్శి సులిగేమ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తున్నది

## ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్ ( నాని)

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఆంధ్ర రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) అన్నారు. శనివారం మండలంలోని రామచంద్రాపురం ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికి, దృశ్యాలువా, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. మండలంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగు, ఒంటరి మహిళ, డప్పు కళాకారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు 5548 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తేదీ అందించాల్సిన పింఛన్లు ఆదివారం కావడంతో అవ్వ తాతలు, పింఛన్దారులకు ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేస్తున్నదని లబ్ధిదారులకు వివరించారు. ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఒకవైపు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తూ.... మరోవైపు ప్రజా సమస్యలను, ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఆయన ప్రజలకు వివరించారు. ఇది ప్రజా ప్రభుత్వం.... రేషన్ కార్డులు, హౌసింగ్ స్కీమ్ లో పక్కా గృహాలు, ఇంటి స్థలం లేని నిరుపేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2023 వ సంవత్సరం నుండి అర్హులైన వారికి పింఛన్లు



ఇవ్వకుండా.... అనర్హులకు పింఛన్లు మంజూరు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి త్వరలో కొత్త పింఛన్లు కూడా మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిషల కష్టపడి పని చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు తో సమావేశమై గ్రామాల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో విధిగా పాల్గొని ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, టిడిపి సీనియర్ నేతలు చేకూరి జనార్థన్ చౌదరి, కొట్టే నరసింహారెడ్డి, చిన్నబాబు, ఉమాపతి నాయుడు, నాయకులు కొట్టే గిరిధర్ రెడ్డి, మోహన్ మురళి,కొల్లంగుంట ముని రామిరెడ్డి, జె డి జగన్, మధు-సూదన్ రెడ్డి,కొట్టే ధనుంజయ రెడ్డి,రేకులచేను మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి,పి శివశంకర్ రెడ్డి, డి.హరిప్రసాద్ ,సి.రవిప్రసాద్, కొట్టే ముద్దు కృష్ణారెడ్డి, డిల్లీ నాథ్ రెడ్డి,జగదీష్ చౌదరి ,వసంత నాయుడు, వెంకటకృష్ణారెడ్డి,చేకూరి వెంకట ప్రసాద్,లెక్కల సురేంద్ర ,జయచంద్రనాయుడు, త్యాగరాజులు,కోటీశ్వర రెడ్డి,గుణసుందరి, సుగుణ, సుకుమార్ నాయుడు, సింగ్ హరీష్, విజయ కుమార్ రెడ్డి, మల్లి రెడ్డి, సంజీవి హరి, గోపి నాథ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి టి ఎన్ శోభన్ బాబు, తహసిల్దార్ కే వెంకటరమణ, ఎంపీడీవో ఇందిర, ఈవోపీఆర్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# మంద కృష్ణ సన్మాన సభకు తరలి వెళ్లిన నాయకులు

**నేటి సాక్షి, బెజ్జంకి:** ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకొని శనివారం వరంగల్ నగరానికి వస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సన్మాన సభను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివస్తున్న నేపథ్యంలో బెజ్జంకి మండలం నుండి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఈ ఎఫ్, మరియు అనుబంధ సంఘాల నాయకులు వరంగల్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు మాట్లాడుతూ, “మందకృష్ణ మాదిగ గారు 1994లో ఎమ్మార్పీఎస్ ను స్థాపించి, దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగబద్ధంగా పోరాడుతున్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, అడ్డంకులను అధిగమించి, నిరుద్యోగం, పేదరికంతో బాధపడుతున్న వెనుకబడిన ఎస్సీ తరగతుల హక్కుల కోసం జీవన్మరణ పోరాటం చేస్తున్నారు,” అన్నారు. “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



స్ఫూర్తితో, సామాజిక న్యాయం మరియు సమానత్వం సాధనకై చేసిన ఈ త్యాగాలను గమనించి కేంద్ర ప్రభుత్వం ఆయన్ని ‘పద్మశ్రీ’ అవార్డుతో గౌరవించడమే మాకు గర్వకారణం” అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, పర్శరాములు, చంద్రయ్య, ఎం ఈ ఎఫ్ టి. ఒదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దొంగతనంపై కలకలం

**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్)మే 31 :** నర్సింహులపేట మండల కేంద్రంలోని పిఏసిఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం దొంగతనం కలకలం రేపింది. జయపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, దళిత కౌలు రైతు మందుల యాకయ్యకి చెందిన 6 క్వింటాళ్ల వరిధాన్యం మాయమైంది. ఇది తెలిసి యాకయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సంఘటన ప్రత్యేకత ఏమిటంటే, కొనుగోలు సెంటర్ పక్కన పోలీస్ స్టేషన్ ఉన్నా ఇటువంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. బాధిత రైతు ధాన్యాన్ని మళ్లీ తిరిగి పొందే నమ్మకంతో సంబంధిత అధికారులను ఆశ్రయించ నున్నాడు. మండల మేజిస్ట్రేట్, వ్యవసాయ శాఖ అధికారి, పోలీసులకు ఫిర్యాదు చేసినారు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్ళగా ఆయన లేకపోవడంతో ఫోన్లో జరిగిన విషయం తెలియపరచడంతో లేక రామని చెప్పినారు అట్లాగే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది

# రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**చంద్రగిరి రేపటి నుండి రేషన్ దుకాణాల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ నడుస్తుందని చంద్రగిరి తాసిల్దార్ శివరాం సుబ్బయ్య తెలిపారు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో డీలర్లు అధికారులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం ఐదు గంటల నుండి 8 వరకు కార్డుదారులకు నిత్యం సరుకులు పంపిణీ చేయాన్నారు ప్రతి ఒక్క రేషన్ డీలర్ దుకాణం వద్ద స్టాక్ పట్టికను ఏర్పాటు చేయాలి అని తెలిపారు. బయట కార్డు లబ్ధిదారులు ఇక్కడ నివసిస్తున్నట్లయితే కచ్చితంగా అడ్రస్ మార్చుకోవాలని కార్డుదారులకు డీలర్లు కచ్చితంగా తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్.డీ.టీ గంగయ్య,డీలర్లు చక్రవర్తి , నారాయణస్వామి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాతిస్థిమితం లేని వ్యక్తి కనిపించడం లేదు

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ మే 31:** మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామానికి చెందిన అన్నపురి ఎల్లమ్మ (60)భర్త నరసింహ, గత రెండు నెలలుగా మతిస్థిమితం సరిగా ఉండడం లేదని మే 27 వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో వారి ఇంటి మెట్ల మీద కూర్చొని తర్వాత ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయినదని తన మనవడు అన్న పూరి జయంత్ తండ్రి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 31వ, తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.



# రజతోత్సవ సభలో పాల్గొన్న..



**నేటిసాక్షి/మిర్యాలగూడ :**హైదరాబాద్ లో శనివారం తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ TUWJ ఆధ్వర్యంలో 25 వసంతాల రజతోత్సవ సభలో...పాల్గొన్న మిర్యాలగూడ జర్నలిస్ట్ లు

# నారాయణపేట ప్రజలకు విజ్ఞప్తి..

## పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట,మే 31 :**గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రస్తుతం నారాయణపేట పట్టణంలో కూరగాయల మార్కెట్ సమీపంలో నడుస్తున్న ప్రభుత్వ జనరల్ దవాఖాన భవనం దెబ్బతిన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు ధ్రువపరిచారు. కావున ప్రజల భద్రతా, సంక్షేమం దృష్ట్యా కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న నారాయణపేట ప్రభుత్వ జనరల్ దవాఖాన ను అకస్మాత్తుగా అప్పక్ పల్లి సమీపంలో హైదరాబాద్ రోడ్డు ప్రక్కన నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ భవన సముదాయం లోకి మార్చబడింది. తేది: 01-06-2025 , అనగా ఆదివారం నుండి సేవలు జిల్లా మెడికల్ కాలేజీ భవనంలో వైద్య సేవలు అందించబడుతాయి. కావున ప్రజలు సహకరించగలరు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బేటీ బచావో-బేటీ పడావో ప్రోగ్రాంపై ప్రచారం చేయండి



**నేటి సాక్షి - జగిత్యాల :** 'బేటీ బచావో-బేటీ పడావో' ప్రోగ్రాంపై విస్తృత ప్రచారం చేయాలని శనివారం జిల్లా స్థాయి బహుళ సభ్యుల అధికారిక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నిర్వహించారు.డి ఎల్ ఎంఎంఏఏ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా అంతటా అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. గర్భవతిగా నమోదు అయినప్పటి నుండే ఆశా కార్యకర్తలు ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో గర్భవతులకు స్కానింగ్ చేసినప్పుడు విధిగా ఫారం ఎఫ్ లను నింపాలని పేర్కొన్నారు. దానిని ఆన్ లైన్లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా అబార్షన్ జరిగినటువంటి వారిపైన ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.ఏ కారణం చేత అబార్షన్ అయిందో గ్రహించవలనని ఆదేశించారు .అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న టువంటి మూడు నూతన స్కానింగ్ రిజిస్ట్రేషన్ సెంటర్స్ మరియు 10 రెన్యువల్ సెంటర్స్ కు అనుమతి ఇచ్చే విషయం గురించి కలెక్టర్కు నివేదించడం జరిగిందనీ తెలిపారు. కమిషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ గారి ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిబంధనలు అతిక్రమించిన మూడు స్కానింగ్ సెంటర్లకు జరిమానా విధించడం మరియు హెచ్చరిక నోటీసులు జారీ చేయడం గురించి వివరించారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీ తో చర్చించారు. ప్రతినెల ఫాం ఎఫ్.. ఆన్ లైన్ పోర్టల్ లో పొందు పరుచడం. 5వ తారీఖు లోపల వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో సమర్పించవలెనని సూచించారు.ప్రస్తుతం జిల్లాలో 78 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి డాక్టర్ సుధీర్ ,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ , తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు

- **ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలి**
- **డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్**

**నేటి సాక్షి - జగిత్యాల :** ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ - జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు -ఎన్నం రాంరెడ్డి,%ూ%.నరేందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే, మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు,అధికారులకు శిక్షణ మరియు బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైనప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు. ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదాన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మొగ్గు చూపించడం జరుగుతున్నదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమ కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి 1:30 అనేది కేవలం ఉన్నత పాఠశాలకే పరిమితం చేయాలని,ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు. ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని,భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు. ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి,విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం,మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# జూలైలోనే 'స్థానిక' సమరం..! ఎన్నికలకు రంగం సిద్ధం

- **జూన్ చివర్లో నోటిఫికేషన్...!**
- **ఆగస్టు రెండో వారం నాటికి ప్రక్రియ పూర్తికి యోచన....**




**నేటి సాక్షి నారాయణపేట , మే 31 :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. జూలైలోనే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపాలిటీ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. జూన్ చివరివారంలో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆగస్టు రెండో వారం నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై సంబంధిత అధికారులకు మౌఖిక ఆదేశాలు వెళ్లాయని తెలిసింది. ఇప్పటికే ఓటర్ల జాబితా, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పనులు ఓ కొలిక్కి వచ్చాయి. వీటన్నింటిపైనా ఉన్నతాధికారులు మరోసారి సమీక్ష నిర్వహించనున్నారు.

**గ్రామ పంచాయతీలకే ముందు.**

మూడు స్థానిక సంస్థల్లో మొదట గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని భావిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో 12,633 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని అ2ధికారికవర్గాలు చెబుతున్నాయి. ఈ పంచాయతీలన్నింటి పరిధిలో కలిపి 1,13,500కుపైగా వార్డులున్నాయి. మునిసిపాలిటీల్లో కలిపే పంచాయతీల్లోని వార్డులుపోగా.. మిగతా వాటికి ఎన్నికలు నిర్వహిస్తారు. ఇక 5,817 ఎంపీటీసీ, 567 ఎంపీపీ, 567 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి మినహా 31 జిల్లాల్లో జడ్పీ చైర్మన్లను ఎన్నుకుంటారు.

**కాంగ్రెస్‌లో పార్టీపరంగా రిజర్వేషన్లు!**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లులను ఆమోదించి కేంద్రానికి పంపింది. కానీ కేంద్రం పెండింగ్‌లో పెట్టింది. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ నాటికల్లా కేంద్రం నిర్ణయం తీసుకోకుంటే.. ప్రస్తుత రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అంటే మొత్తంగా 50శాతం దాటకుండా రిజర్వేషన్లు అమలు చేయాలి. స్థానిక సంస్థల పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి.. మిగతా రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలి. ఈ లెక్కన గతంలో బీసీలకు గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 21-22 శాతం, మున్సిపాలిటీల్లో 31శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి. అయితే స్థానిక సంస్థల్లో నేరుగా రిజర్వేషన్లు పెంచలేని నేపథ్యంలో.. పార్టీపరంగా బీసీలకు 42శాతం స్థానాలను కేటాయిస్తామని కాంగ్రెస్ గతంలోనే ప్రకటించింది. ప్రస్తుతం దీనిపై కసరత్తు జరుగుతోంది.

**క్యాడర్‌లో జోష్ నింపేందుకు..**

మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు వంటి నేతలందరినీ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ సూచించారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. మరోవైపు కాంగ్రెసలో గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు అవకాశం ఉన్న పదవులను భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. తద్వారా క్షేత్రస్థాయి క్యాడర్‌లో ఉత్సాహం నెలకొంటుందని భావిస్తున్నారు. ఇక రాష్ట్రంలో ఇటీవలి రాజకీయ పరిణామాలు కూడా స్థానిక ఎన్నికల్లో కలిసి వస్తాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడేదే టీడబ్ల్యూజేఎఫ్

- **జూన్ 10న జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు**
- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ...!!!**



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఒకటేనని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వారు ముఖ్య అథితులుగా విచ్చేసి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రధాన సమస్యలైన వైద్యం,అక్రిడేషన్ కార్డులు,ఇండ్లు తదితర సమస్యలపై సంఘం తీవ్ర స్థాయిలో కృషి చేస్తుందని వారు అన్నారు.ముఖ్యంగా జర్నలిస్టుల%శీ%దరు కూడా అక్రిడేషన్ కార్డుల కంటే సంస్థ ఇచ్చిన ఐడి కార్డుల ప్రధానమని,ఈ విషయాన్ని ప్రతి జర్నలిస్టు గమనించాలని వారు అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని,అలాగే చిన్న పత్రికల పరిస్థితి మరీ దారుణంగా ఉందని వారన్నారు. ఈ పరిస్థితుల్లో జర్నలిస్టులంతా కలిసికట్టుగా ఉండి సమస్యల సాధన కోసం పాటుపడాలని వారన్నారు.అలాగే జిల్లా సంఘ సభ్యులందరూ కూడా ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు అన్నారు. ముఖ్యంగా జూన్ 10న జిల్లా మహాసభలు నిర్వహించనున్న సందర్భంగా ప్రతి జర్నలిస్టు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసి మహాసభలకు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ గౌడ్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి.అశోక్ కుమార్, పరిపూర్ణం.నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య,జిల్లా కార్యదర్శి పెద్దిగారి స్వామి శ్రీనివాస్ గౌడ్ రాము. వెంకట్ మరియు జిల్లాలోని టీడబ్ల్యూజేఎఫ్ సంఘ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభల నిర్వహణకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు శ్రీనివాస్ గౌడ్ రాము తో ఐదు మంది కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీ ఆధ్వర్యంలో మహాసభలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు..

# 20 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

**నేటి సాక్షి,వేమనపల్లి :** మండల పరిధిలో వచ్చే నెల 3 నుండి 20 వరకు మండల పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సంధ్యారాణి తెలిపారు. భూ సమస్యలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో భాగంగా దరఖాస్తులు స్వీకరణకు బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 3న జక్కపల్లి, మామడ, 4న జిల్లెడ, కల్మలపేట, 5న సూరారం,నీల్వాయి,6న బుయ్యారం, నీల్వాయి,9న నాగారం, కేతనపల్లి, 10న వేమనపల్లి, ఒడ్డుగూడెం, 11న బద్దెవెల్లి, ముల్కలపేట,12న కొత్తపల్లి, 13న దస్నాపూర్, 16న రాజారం, గొర్లపల్లి , 17న గోదంపేట్ బద్దంపల్లి, 18న జాజులపేట, బొమ్మన,19న సుంపుటం, చామనపల్లి, 20న కల్లంపల్లి, ముక్కుడుగూడెం గ్రామాలలో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా భూ సమస్యలు గలవారు తమ వద్దన గల ఆధారాలు,దస్తావేజులతో రెవిన్యూ సదస్సులో ధరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

**రూ.15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సర్వేయర్**



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ )** :ఓ సర్వేయర్ 15000 వేల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)కి అడ్డంగా దొరికిపోయిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. ఎసిబి డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లరెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన జక్కాపురం మల్లేశం భూమిని సర్వే చేసేందుకు ఎల్లారెడ్డిపేట సర్వేయర్ నాగరాజు ని సంప్రదించగా, భూమిని సర్వే చేయడానికి సర్వేయర్ 1.లక్ష రూ డిమాండ్ చేయగా, 80 వేలకు డీల్ కుదుర్చుకున్నారు. మొదట విడుతగా 20 వేల రూపాయలు లంచం తీసుకొని, పంచనామా రిపోర్ట్ కోసం రెండు నెలలుగా బాధితుని సర్వేయర్ నాగరాజు చుట్టూ తిప్పుకున్నాడు. పంచనామా రిపోర్టు కోసం సర్వేయర్ కి ఫోన్ చేయగా మిగిలిన డబ్బులు ఇవ్వాలని సర్వేయర్ డిమాండ్ చేయగా చేసేది ఏమీ లేక బాధితుడు మల్లేశం ఏసీబీ అధికారులను సంప్రదించాడు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటలో రైతు వేదికలో సర్వేయర్ల కి సర్వేయర్ నాగరాజు శిక్షణ ఇస్తున్నాడు. అక్కడే మల్లేశం వద్ద డబ్బులు 15000 రూ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. సర్వేయర్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి, కరీంనగర్ ఏసీబీ కోర్టుకి తరలించినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచాలు అడుగుతే 1064 లేదా 9440446106 నెంబర్లకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ దాడులలో సిఐలు తిరుపతి, కృష్ణకుమార్ లు పాల్గొన్నారు.

# వి ఆర్ ఓ పులివర్తి బ్రహ్మయ్య చౌదరి సేవలు మరువలేనిది



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో వి.ఆర్.ఓ పులివర్తి బ్రహ్మయ్య చౌదరి పదవి విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు పదవీ విరమణ మహోత్స వానికి ముఖ్య అతిధిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు ముందుగా తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి తిరుపతి రూరల్ మండలం తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పులివర్తి బ్రహ్మయ్య చౌదరి చేసిన సేవలు మరువలేనివి తమ సర్వీసులో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి రెవెన్యూ సమస్యలేకుండా తలెత్తకుండా చర్యలు చేపట్టేవారని తెలిసిందే అధికారులకు ఆదర్శంగా నిలిచేవారని కొనియాడారు తమ కుటుంబంతో శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండాలని కోరారు పులివర్తి బ్రహ్మయ్య చౌదరిని శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా ముఖాముఖి




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గ్రామీణ ప్రాంతాల్లో స్వయంశక్తి సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రణాళికలు అమలుచేయాలని కేంద్ర పంచాయతీరాజ్ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నం రాడిసిన్ బ్లూహెూటల్లో పంచాయతీ, మండల పరిషత్ ప్రతినిధులతో నిర్వహించిన సద స్సులో ఆయన మాట్లాడారు. వివిధ స్వయంశక్తి ఉపాధి మార్గాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించిన పంచాయతీలలో సంఘాలకు లాభదాయకమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ప్రణాళికలు పక్కాగా అమలుచేయాలన్నరు. సదస్సు నిర్వహణలో భాగంగా ఎంపిక చేసిన 88మంది సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. సదస్సులో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి ముక్తాశేఖర్, రాష్ట్రపంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి శిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, పలువురు జడ్పీసీఈవోలు, డీపీవోలు, ఎంపీడీవోలు, సర్పంచ్లు పాల్గొన్నారు. తిరుపతి రూరల్ ఎంపీపీ ఎం చంద్రమౌళి రెడ్డి , అవిలాల పంచాయితీ తరపున సర్పంచ్ చెందెలి వెంకటరమణ, పంచాయితీకార్యదర్శి శ్రీలేఖ పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
1 జూన్ 2025


# మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్

**నేటి సాక్షి తిరుపతి కలెక్టరేట్ :**ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు మరియు రెవిన్యూ డివిజన్ , మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జూన్ నెల 2వ తేదీ సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు జిల్లా కలెక్టరేట్ తో పాటుగా డివిజన్, మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం తప్పక హాజరు కావాలని తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# డీఎస్పీ ఆధ్వర్యంలో శాంతియుత సమావేశం




**నేటి సాక్షి :జిన్నారం :** జిన్నారం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పటాన్చెరు డి.ఎస్.పి ప్రభాకర్, విచ్చేయడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశం బక్రీద్ పండుగ సందర్భంగా హిందూ ముస్లిం స్నేహపూర్వకంగా ఉండాలని ఎవరైనా ఇబ్బంది చేస్తే పోలీస్ డిపార్ట్మెంట్ ను సంప్రదించాలని ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం. ఈ కార్యక్రమానికి నిర్వహించిన జిన్నారం సీఐ నయిముద్దీన్. జిన్నారం ఎస్సై నాగలక్ష్మి. జిన్నారం ఏఎస్ఐ సుధాకర్ చారి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న రాజకీయ నాయకులు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ. జిన్నారం మాజీ మండల్ వైస్ ప్రెసిడెంట్ గంగు రమేష్ బిజెపి సోలక్ పల్లి జగన్ రెడ్డి,

అందూరు నర్సింగరావు, ఊట్ల మాజీ సర్పంచ్ ఆంజనేయులు, జిన్నారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, విష్ణుమూర్తి చారి కొడకంచి నాగరాజు, పల్నాటి భాస్కర్, మేదర్ శంకరయ్య, బండి శ్రీకాంత్ గౌడ్,టెంట్ హౌస్ శ్రీనివాస్, గ్రామ ప్రజలు. రాజకీయ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బొల్లారం మున్సిపల్ పరిధిలో శాంతి కమిటీ సమావేశం బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఎం. రవీందర్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.రవీందర్ రెడ్డి, పలు సూచనలు చేసారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా మరియు నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని, పండుగను జరుపుకునేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలను చేయరాదని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బొల్లారం మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి మాట్లాడుతూ పండగలను సామరస్యంగా జరుపుకోవాలన్నారు. మత సామరస్యం లేకుండా అందరు కలిసి మెలిసి చేసుకోవాలని కోరారు. అలాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అన్నారు. ఒకరికొకరు మద్దత్తు తెలుపుకుంటూ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దశరథ, కృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది,బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామల ప్రజలు, కుల మతాలకు సంబంధం లేకుండా అన్ని మతాల ప్రజలు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో..టీడబ్ల్యూజేఎఫ్ కు త్వరలో నూతన నాయకత్వం

## వారం రోజుల్లో జిల్లా మహాసభ




**నేటి సాక్షి-వనపర్తి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా కమిటీకి త్వరలో నూతన నాయకత్వం వస్తుందని జిల్లా సన్నాహక కమిటీ సభ్యుడు అంబటి స్వామి తెలిపారు. వారం రోజుల్లో జిల్లా మహాసభ జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం వనపర్తిలో వివిధ పత్రికలు, ఛానళ్ళకు చెందిన ఏడుగురు జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ చేరి సభ్యత్వం తీసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీమంత్రి వనపర్తి లోని జర్నలిస్టులకు ఇంటి స్థలాల పట్టాలను అందజేసినప్పుడు టిడబ్ల్యూజేఎఫ్ సంఘానికి బాధ్యుడుగా ఉన్న నాయకుడు సంఘంలో పనిచేస్తున్న ఒక్క జర్నలిస్టు సభ్యుడికి కూడా ప్లాటు ఇప్పించేందుకు సిఫారసు చేయలేదని, కనీసం జాబితాలో పేర్లు సూచించలేదని పలువురు జర్నలిస్టులు దుయ్యబట్టారు. సంఘం బాధ్యులు అజ్ఞానంలో ఉండి వనపర్తి జిల్లాలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని నిర్వీర్యం చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని, నూతనంగా వనపర్తి జిల్లా తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ సంఘం బాధ్యతలు చేపట్టే నాయకులు సంఘం బలోపేతంతో పాటు వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తారని ఆశిస్తూ.. ఒక అడుగు ముందుకు వేసిన ఆత్మీయులు, అందరివాడు, జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న మంచి మనసున్న పోరాట కలం వీరుడు ఆప్త మిత్రులు అంబటి స్వామి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు మరింత న్యాయం జరిగి, సంగం బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

# ఖతార్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




## ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :**ఉపాధి కోసం దేశం విడిచి వెళ్లిన గల్ఫ్ కార్మికులు తెలంగాణ అభివృద్ధికి మూలస్తంభాలని, వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి మరియు ఇండియన్ కమ్యూనిటీ బెనోవేలెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఖతార్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిదని, అటు రాజకీయంగా నష్టపోయే పరిస్థితుల్లోనూ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందని అన్నారు. తెలంగాణ సాధనలో ప్రతి వర్గం, ప్రతి సంఘం, ప్రతి యువజనులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు పోరాడతే తెలంగాణ వచ్చిందని,ఒక్క కుటుంబమే తెలంగాణ తెచ్చింది అనే తప్పుడు ప్రచారం చేసుకుంటాన్నారని అన్నారు. గత పదేళ్లలో "నీళ్లు, నిధులు, నియామకాలు" పేరిట ప్రజలను మోసగించినదని అన్నారు. గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇస్తూ గురుకులాల్లో అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో రూ. 200 కోట్ల వ్యయంతో 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని, గత పదేళ్లలో ఎదురుచూసిన ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకంలో మంజూరు చేస్తోందని అన్నారు. స్థలం ఉన్నవారికి తొలి విడతలో రూ. 5 లక్షలు,స్థలం లేనివారికి రెండో విడతలో స్థలంతో పాటు రూ. 5 లక్షల మంజూరు చేస్తామని అన్నారు. గల్ఫ్ కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని అన్నారు. గల్ఫ్ అడ్వైజర్ బోర్డును ఏర్పాటు చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. తెలంగాణ ప్రజాభవన్‌లో 24/7 గల్ఫ్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి సహాయం అందిస్తున్నామని అన్నారు..




# పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** భారతదేశంలో ప్రతి నెల చివరి రోజు జిల్లా కేంద్రాలలో, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో సివిల్స్ రైట్స్ డే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం మండలం సి కె పల్లి పంచాయతీ చిట్టతూరు హరిజనవాడలో శనివారం మండల తహసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల పై అవగాహన, సమాజంలో అందరికీ సమానం హక్కు, వాక్ హక్కు, ఆలోచన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, మత స్వేచ్ఛ మరియు కదలిక వంటి హక్కుల గురించి తెలియజేశారు. కులం పేరుతో దూషణలు, తక్కువ స్థాయి వారీగా చూడడం ఇలాంటి విషయాలలో చట్టాలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా దళితవాడలలో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. హరిజవాడ గ్రామస్తులు ముఖ్యంగా త్రాగునీటి సమస్య, వీధి దీపాలు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యల గురించి తెలియపరిచారు. ప్రతి ఒక్కరి సమస్యని ఆయా శాఖల అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని తెలియజేశారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా మీరు స్వేచ్ఛగా తెలియపరిచే హక్కు మీకు ఉందని ఎలాంటి భయాలు చోటు లేకుండా తెలియపరచాలని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వాలు మీకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ప్రతి ఒక పిల్లవాడు చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మీపతి, అంగన్వాడి సూపర్వైజర్ రేవతి, వీఆర్వో వెంకటరమణ, అంగన్వాడీ కార్యకర్తలు,వీఆర్ఏ బాల, అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పీస్ కమిటీ సమావేశాలు



**నేటి సాక్షి :జిన్నారం :**జిన్నారం పోలీస్ స్టేషన్ లో బక్రీద్ సందర్భంగా శనివారం ప్లీజ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డి.ఎస్.పి ప్రభాకర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా హిందూ ముస్లిం స్నేహపూర్వకంగా ఉండాలని ఎవరైనా ఇబ్బంది చేస్తే పోలీస్ డిపార్ట్మెంట్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నయిముద్దీన్. జిన్నారం ఎస్సై నాగలక్ష్మి. జిన్నారం ఏఎస్ఐ సుధాకర్ చారి, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ. జిన్నారం మాజీ మండల్ వైస్ ప్రెసిడెంట్ గంగు రమేష్, బిజెపి సోలక్ పల్లి జగన్ రెడ్డి, అందూరు నర్సింగరావు, ఊట్ల మాజీ సర్పంచ్ ఆంజనేయులు, జిన్నారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, విష్ణుమూర్తి చారి కొడకంచి నాగరాజు, పల్నాటి భాస్కర్, మేదర్ శంకరయ్య, బండి శ్రీకాంత్ గౌడ్,టెంట్ హౌస్ శ్రీనివాస్, గ్రామ ప్రజలు. రాజకీయ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బొల్లారంలో. బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఎం. రవీందర్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.రవీందర్ రెడ్డి, పలు సూచనలు చేసారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా మరియు నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని, పండుగను జరుపుకునేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలను చేయరాదని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బొల్లారం మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి మాట్లాడుతూ పండగలను సామరస్యంగా జరుపుకోవాలన్నారు. మత సామరస్యం లేకుండా అందరు కలిసి మెలిసి చేసుకోవాలని కోరారు. అలాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అన్నారు. ఒకరికొకరు మద్దత్తు తెలుపుకుంటూ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దశరథ, కృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది,బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామల ప్రజలు, కుల మతాలకు సంబంధం లేకుండా అన్ని మతాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్) :** మండలంలోని గుల్లకోట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక ముఖ్య అతిథిగా హజరై మాట్లడుతూ... ప్రజలు పౌర హక్కులపై తప్పనిసరి అవగాహన కల్గి ఉండాలని ఇందుకు అధికారులు, నాయకులు సమన్వయంతో చైతన్య పరచాలన్నారు. సమాజంలో నెలకొన్న అంటరాని తనం వంటి అంశాలపై పౌర హక్కుల ద్వారా రక్షణ పొందాలని సూచించారు. పలువురు స్థానిక నాయకులు మాట్లడుతూ... ( ఈ కార్యక్రమంలో గిర్ధావర్ అన్వేష్, విద్యుత్ శాఖ అధికారి సమ్మయ్య, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ సింహచలం జగన్, నాయకులు అమరగొండ సత్యనారాయణ, దళిత సంఘం సీనియర్ నాయకులు చుంచు మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ద్యావ మహిపాల్ రెడ్డి, గొల్లపల్లి సత్యం, రామగిరి వెంకటేష్, పొన్నం నరేష్, ఉప్పులేటి లక్ష్మన్, ఒరగంటి నగేష్, లచ్చయ్య, రామగిరి నవీన్, దావుల దామోదర్, రామగిరి శ్రవణ్,లచ్చయ్య చుంచు లింగయ్య, దావుల జీవన్ తదితరులు పాల్గొన్నారు,